


"ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది..
కృషితో సాధించుకున్నది శాశ్వతం"
- మహాత్మా గాంధీ

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 95 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (22-05-2022) | పేజీలు : 10

## లక్షల కోట్లు దేశం దాటించగలరు..

# జనాలకు మాత్రం మేలు చేయరు

- దేశంలో ఎక్కడికి వెళ్లిన ఏపీ అప్పులపైనే చర్చ
- 151 సీట్లు కట్టబెట్టినా సుపరిపాలన లేదు
- కోడి కత్తి.. వివేకా హత్య కేసులు ఎందుకు తేల్చరు?
- అ కేసుల్లో అలసత్వమే నేరగాళ్లకు ధైరమిచ్చింది
- అందుకే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చిల్లవద్దన్నా
- రాష్ట్రంలో పరిస్థితులన్నీ ఢిల్లీ పెద్దలకు తెలుసు
- నా విధానాలకు మద్దతు... బీజేపీ ఇష్టం
- పొత్తులపై ఇప్పటివరకు ఎలాంటి ఆలోచనా చేయలేదు
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** లక్షల కోట్లు దేశాలు దాటించే తెలివితేటలు ఉంటాయి... అదే లక్ష కోట్లు వెచ్చించి జనాలకు మేలు చేసే అంశం మీద మాత్రం శ్రద్ధ పెట్టరని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ప్రజలు కూడా ఈ అవినీతి అక్రమాలను, ప్రశ్నించలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో పొత్తుల అంశంపై ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనా చేయలేదని, ప్రస్తుతం భారతీయ జనతా పార్టీతో మాత్రమే కలసి నడుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మాత్రమే వైసీపీ వ్యతిరేక ఓటు, 'చీలకూడదని భావిస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం రాత్రి మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా మిత్రులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలతోపాటు పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలు పాత్రికయులతో పంచుకున్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి పైనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే శాస్త్రాన్ని అప్పు పుట్టని పరిస్థితికి తీసుకువెళ్లారు. ఢిల్లీ పెద్దల్లో కూడా ఇదే అభిప్రాయం ఉంది. అందుకే ఆంధ్రప్రదేశ్ ని శ్రీలంకతో పోలుస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆ అంశాలను చూసే నేను ట్వీట్ చేశాను. ప్రజలు నమ్మి 151 సీట్లు కట్టబెడితే రాష్ట్రంలో సుపరిపాలన అనేది మచ్చుకైనా కనబడుతుందా? బలం ఉంది కదా ఏం చేసినా చెల్లిపోతుంది అంటే ఎలా కుదురుతుంది. వైసీపీ విధానాల వల్లే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని వ్యాఖ్యలు చేశారు. శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ఉండాలి. ఒక సమస్య వచ్చినప్పుడు తెలంగాణలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను కూర్చోబెట్టి మాట్లాడడం కుదురుతుంది. నల్లమల యురేనియం తవ్వకాలను అడ్డుకునే విషయంలో అది సాధ్యపడింది. రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవు. నా విధానాలకు మద్దతు ఇవ్వడం, ఇవ్వకపోవడం అనేది బీజేపీ ఇష్టం.


మిగతా 3లో..

## జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి

# పవన్ కళ్యాణ్ పరామర్శ

- కొంగరి సైదులు భార్యకు రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

**హైదరాబాద్, (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నల్గొండ జిల్లా గోపరాజుపల్లికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కొంగరి సైదులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్.. సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని భార్య సుమతిని ఓదార్చారు. సైదులు కుమారుడు కూడా ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన సైదులు కుటుంబానికి అన్ని విధాల జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బిడ్డల చదువు, ఆరోగ్యం బాధ్యతను కూడా జనసేన పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును కొంగరి సుమతికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామ్ తాళ్లూరి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, విద్యార్థి విభాగం నాయకుడు సంపత్ నాయక్, యువజన విభాగం నాయకుడు లక్ష్మణ్ గౌడ్, పార్టీ నాయకుడు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులను దోచుకోవడానికి మనసెలా వస్తోంది?

- రైతు భరోసా కేంద్రాలు దళారుల కోసమే ఉన్నాయా?
- మిల్లర్ల చేతిలో పౌరసరఫరాల శాఖ కీలు బొమ్మగా మారింది
- ధాన్యం కొనుగోలులో అక్రమాలపై జనసేన పోరాడుతుంది
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతుల నుంచి బస్తాకు రూ. 200 చొప్పున దోచేసుకొంటున్నా సీబీఐ దత్తపుత్రుడిలో చలనం రావడం లేదు. అంటే ఈ దోపిడీకి సూత్రధారులు ఎవరో రైతాంగానికి, ప్రజల కు అర్ధమవుతోందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. రైతులను దోచుకోవడానికి ఈ పాలకులకు మనసెలా వస్తోంది అని ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సుపట్టని పాలకుడు ఉండటం వల్లే రైతన్నలు, కౌలు రైతులు జీవితంపై విరక్తి చెందుతున్నారని, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించాం. ఆఫ్రికా కూడా ఆదర్శంగా తీసుకొంటోందని గొప్పలు చెప్పుకొంటున్న పాలకులు వరి రైతుల బాధలకు ఏం సమాధానం చెబుతారని విమర్శించారు. రైతులకు భరోసా ఇవ్వని

మిగతా 4లో..

## అట్టహాసంగా అనంతపురం జిల్లా

## మహిళా కార్యాలయం ప్రారంభోత్సవం

- అనంతపురం జిల్లా వీర మహిళా విభాగం సమీక్ష సమావేశం
- పెద్ద ఎత్తున జనసేన పార్టీలోకి చేరికలు



**అనంతపురం, (జనస్వరం) :** రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత నూతనంగా ఏర్పాటు చేసిన అనంతపురం జిల్లామహిళా కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవానీ

మిగతా 4లో..

## నెల్లూరు సిటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి

# "పవనన్న ప్రజాబాట"

- పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యం
- ఇంటింటి ప్రచారం మొదలెట్టిన కేతంరెడ్డి
- కాబోయే సీఎం పవన్ కళ్యాణ్, అంటూ నిలువెత్తు కటౌట్ ఏర్పాటు
- పాలాభిషేకం చేసిన 3వ డివిజన్ జనసేన పార్టీ కార్యకర్తలు

వివరాలు 4 లో ...



# అవస్థలో విద్యా వ్యవస్థ



ప్రతీ ఒక్కరూ ముందుగా రాజకీయాలను పక్కనబెట్టి ఒకసారి సామాజిక, ఆర్థిక విషయాలపై దృష్టిపెడితే జరుగుతున్న పరిణామాలు, అవి ప్రజలపై మోపే భారాలు అర్థమవుతాయి. అయితే ఇది అర్థం చేసుకోవడానికి రాష్ట్ర పౌరుడి ఆలోచనా ధోరణిని కూడా మనం అవలోకనం చేసుకోవాలి. గతంతో పోల్చుకుంటే అక్షరాస్యత శాతం మెరుగుపడుతుందని చెప్పుకుంటున్న మనం ఆ అక్షరాస్యతలో నైపుణ్యం దాని ద్వారా లభించే సృజనాత్మకతను విస్మరించాం. ఇది సామాజిక కోణంలో కూడా చాలా వరకూ అందోళన కలిగించే అంశంగా పరిణమిస్తుంది. ఇప్పటికే ఉపాధికల్పన విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల తీరు, ప్రపంచీకరణలో వారి దేశ పౌరులకే ప్రాధాన్యతనిచ్చే కోణంలో జరిగే మార్పులు, దేశ ఆర్థిక వనరులు వినియోగంపై సహేతుకమైన నిర్ణయాలలో వైఫల్యం కారణంగా మరింత ఎక్కువగా నిరుద్యోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనదేశంలోని చాలా రాష్ట్రాలలో ప్రజల ఉపాధి కల్పన కన్నా పథకాలను ఎరగా చేసుకుని ఓటరుపై ఆర్థికకంగా ఆదుకుంటున్నామంటూ మభ్యపెట్టి తిరిగి ఆర్థికలోటును పూడ్చడానికి పన్నుల రూపంలోనో, చార్జీల పెంపు రూపంలోనో మరల ప్రజల నుండే వసూలు చేసేస్తూ ప్రజలు గ్రహించలేని విధంగా చేసి, గ్రహించినా తిరిగి ప్రశ్నించలేని విధంగా చేస్తున్నారు. ఇది ప్రజా సంక్షేమంగా మనం పరిగణించలేము కదా!! మనసుకు కష్టమైనా స్పష్టంగా చెప్పాలంటే ఇది క్షామం. దీనిని ప్రతీ పౌరుడూ తీక్షణంగా దేశ, రాష్ట్ర స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి రాబోవు తరాలకు ఈ పెనుముప్పు తప్పేటట్టుగా ఆలోచించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది..

ఒకసారి ఆ అంశాలలోకి వస్తే విద్యావ్యవస్థలో మార్పులకు బదులుగా, పిల్లల చదువులకోసం తలిదండ్రుల ఆర్థిక స్థితిపైన భారం తగ్గించడానికి బదులుగా ఆర్థికంగా ఆసరా అవుతున్నామనే నెపంతో వారికి పథకం పేరు మీద నగదు బదిలీ చేస్తున్నారు. చివరకు మాతృభాష బోధన విషయంలో కూడా ఆంగ్లం రాకపోవడం ఉపాధికి అవరోధమనే విషయంగా ప్రజలను ఏమార్చి మానసిక వికాసానికి దూరం చేస్తున్నారు. పాఠశాలలలో కనీస అవసరాలు, వారి సృజనాత్మకతకు దోహదపడేవిధంగా పాఠ్యాంశాల మార్పులు తీసుకువచ్చే ప్రణాళికలు లేకుండా తలిదండ్రుల ఓట్ల కోసం పిల్లల భవిష్యత్తుకు భరోసానివ్వలేని కార్యక్రమాలు చేపడుతున్నారు, అంతేగాక సరైన మరుగుదొడ్లు, ఆటస్థలం కూడా లేని పాఠశాలలు కోకొల్లలు. ఇటువంటి కనీస అవసరాలను తీర్చకుండా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు పిల్లలకు ఏ విధంగా ఆసరా అవుతాయి. ఇప్పటికీ సాంప్రదాయబద్దమైన కోర్సులు లేదా ఇంజనీరింగ్ కోర్సులపైనే ఆసక్తి కనబరుస్తున్న ఈ తరుణంలో ఎక్కువ మంది ఈ తరుణంలో ఎక్కువ మంది అదే కోర్సులపై అదే కోర్సులపై మక్కువ చూపిస్తున్నప్పుడు ఎదురయ్యే అంశాలపై కూడా ప్రభుత్వాలు ఒక సహేతుకమైన విధివిధానాలు రూపొందించలేకుంటే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పట్టభద్రులను సమాజం పొందలేదు. ఇప్పటికే చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం లేకపోవడం ఒక వంతైతే చేస్తున్న పనికి, చదివిన చదువుకీ సంబంధం లేకుండా విధులు నిర్వర్తించడం ఒక వంతయ్యింది.

కేవలం ఉద్యోగం, తద్వార సంపాదనే ధ్యేయంగా చేసుకుని కొనసాగుతున్న ఈ విద్యావ్యవస్థలో సామాజిక న్యాయం, దేశ పౌరుడిగా నిర్వర్తించవలసిన కనీస ధర్మాలను విడిచిపెట్టేస్తున్నాం. క్రమశిక్షణను అలవరచలేని చదువులతో ఇటు తలిదండ్రులు, గురువులు, సమాజం కూడా అందోళన చెందే పరిస్థితులలోనికి మనకి మనంగా నెట్టివేయబడుతున్నాం. తల్లిదండ్రుల ఈ ధోరణే రేపటి వారి పిల్లలే వారిపై వృధ్యాపంలో చూపించే వివక్షకు కారణమవుతుంది. వృత్తి విద్యాకోర్సులను స్థాపించి నూతన ఆవిష్కరణలకు అవకాశాలను కల్పించాలి. అధ్యాపకుల ఎంపికలో జరుగుతున్న విధానాలను పునఃసమీక్ష చేసుకుని ఉత్తమ విద్య పిల్లలకు అందేటట్లుగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. చదువు చెప్పేందుకు సిద్ధపడిన తర్వాత చదువుకునే రీతిగా సాగే ఇప్పటి అధ్యాపక విధానాలలో ఆ అధ్యాపకుడి ఉత్తీర్ణతా పరంపరలోని మార్కులను (గుణాలను) కూడా పరిగణలోనికి తీసుకోవాలి. ఇక ఉపాధి విషయానికొస్తే నైపుణ్యత లేని పట్టాలు అందుకుని ఎంతోమంది యువత నిరుద్యోగులుగా జీవనాన్ని సాగిస్తున్నారు. గడిచిన 20 సం.రాలలో 10 వ తరగతి ఉత్తీర్ణతా శాతం 50 నుండి 90 వరకూ పెరిగినా నైపుణ్యతా శాతం అంత ఆశాజనకంగాలేదు, ఇంకా చెప్పాలంటే, తలిదండ్రులు కష్టమైనా 10o2 లో ప్రైవేట్ కాలేజీలలో చదివించడానికి మక్కువ చూపి వారి ఆర్థిక పరిస్థితిని దిగజార్చుకుంటున్నారు. ఒక ఇంటిలో ఇద్దరు పిల్లలను చదివించడానికి నెలకు వారికి అయ్యే ఖర్చు ఆ కుటుంబ పోషణార్థం నెలకు అయ్యే ఖర్చు రమారమీ సమానం. ఇటువంటి స్థితిలో ఆర్థిక అసమానతలు రూపుమాపడం ఎవరివల్లా కూడా సాధ్యపడదు. ఎంతమంది ఈ ప్రైవేట్ కాలేజీలలోని విద్యార్థులు ఉపాధి పొందుతున్నారనేది ప్రశ్నార్థకమే. ప్రభుత్వాలు ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు కుమ్మక్కై ఈ పరిస్థితులకు బీజం వేసారు, ఆ పరిస్థితే ఇప్పుడు నిర్వీర్యమైన సమాజానికి హేతువయ్యింది. ఇది గ్రహించే స్థితిలో తలిదండ్రులు లేరు. పూర్తిగా విద్యావ్యవస్థను మాయాజాలం చేసి ఉపాధి కల్పించలేని వారి పోకడలకు రంగులు పూసి మభ్యపెట్టి కాలం వెల్లదీస్తున్నారు. ఈ ప్రమాదాన్ని అంచనా వేయగల సామర్థ్యం గ్రహించే స్థితిలో తలిదండ్రులు లేరు. పూర్తిగా విద్యావ్యవస్థను మాయాజాలం చేసి ఉపాధి కల్పించలేని వారి పోకడలకు రంగులు పూసి మభ్యపెట్టి కాలం వెల్లదీస్తున్నారు. ఈ ప్రమాదాన్ని అంచనా వేయగల సామర్థ్యం ప్రజలకు లేకుండా చేసి పథకాలు, కులం, మతం అనే స్వార్థాల నీడలో వారి పబ్బం గడుపుకుంటున్నారు. ఈ పరిస్థితిని చక్కబెట్టాలంటే ఒక యజ్ఞంగా కొన్ని సంవత్సరాలు సాగితే తప్ప ఈ రాబోయే భయంకర విపత్తుని ఎదుర్కోలేము. భయంకర విపత్తుని ఎదుర్కోలేము. రాజకీయనేతలే రాజ్యాంగేతర శక్తులుగా మారి దేశం, రాష్ట్రాల భవిష్యత్తుని అంధకారంలోనికి నెట్టేస్తున్నారు. దేశ సామాజిక, సాంప్రదాయాల విషయంలో విభిన్నమైనపోకడలు విద్యావ్యవస్థ పనితీరుపై ఎటువంటి ఆలోచనలూ లేకుండా చేస్తున్నాయి.. మనిషిలో సహజత్వంపై ప్రభావం కూడా చూపే విధంగా సాగే ఈ దాష్టికం ఇలానే కొనసాగితే తద్ఫలితంగా జరిగే వికృతాలకు ఎవరు బాధ్యత వహిస్తారనేదే అంతుచిక్కని ప్రశ్న. వీటన్నీటికి చక్కని పరిష్కారం విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడమే. నాణ్యమైన విద్యను ప్రతీ

## ఎడిటోరియల్

విద్యార్థికీ ఉచితంగానే అందించి, ఈ ఓటు బ్యాంక్ రాజకీయాలకై ఈ పాలకులు పంచే పథకాల ధనాన్ని ఉచిత విద్యను అందించే దిశగా చేపట్టి తలిదండ్రులపై పూర్తి స్థాయిగా ఆ భారాన్ని తీసివేయగలిగితే వారి ఆర్థికస్థితి మెరుగుపడడమే కాకుండా పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి పోటి తత్వాన్ని నేర్పడంతో పాటూ భవిష్యత్తులో వారి కుటుంబ జీవనప్రమాణాలు మెరుగుపడే అవకాశాన్ని ఇచ్చే పరిస్థితి ఏర్పడుతుంది.

ఇది ఇలా ఉంటే, ప్రైవేటు విద్యా రంగంలోని యాజమాన్యాలు పూర్తిగా విద్య ఆర్థికపరమైన అంశంగానూ వారి ఉనికికై చేసే ప్రయాసగానూ మారిపోయింది తప్ప సమాజంపై కాసింత కూడా మమకారఛాయలు లేవు. రాజకీయ కనుసన్నలలోనో, స్వయంగా రాజకీయ నాయకుల చేతులలోనో నడిచే ఈ ప్రైవేటు విద్యావ్యవస్థలు సమాజానికి ఏ మేరకు ఉపయోగపడతాయో అర్థం చేసుకోవాలి. ప్రజలచే ఎన్నుకోబడిన ఒక ప్రజాప్రతినిధి విద్యను అంగంట్లో అమ్మే క్రూరమైన చర్యకు సమాధానం దొరుకుతుందా.? తను నడిపే ఆ సంస్థ ఉన్నతికి విద్యార్థులపై తీవ్రమానసిక ఒత్తిడిని తెచ్చి రాంకుల మాయలతో అటు తలిదండ్రులని, విద్యార్థులనీ దూరపుకొండలు చూపిస్తూ, సమాజంలో క్రీడను నడుపుతున్నారు. తల్లిదండ్రులు కూడా ప్రస్తుత సామాజిక పరిస్థితులు, తమ పిల్లలను చదివించబోయే, వారు చదువుతానన్న కోర్సులపై కాస్తైనా అవగాహన కలిగించుకుని ఆ విధంగా ప్రణాళికలు చేసుకోవాలి. వీటన్నిటికంటే ముందు తమ పిల్లలకు ఆ చదివే కోర్సు పట్ల ఆసక్తి కనబరుస్తున్నాడా లేదా అనేది కూడా తలిదండ్రులు గమనించాలి. పిల్లలకు ఇష్టమైన కోర్సుల్లో చేర్పించి తద్వారా వారు ఆయా రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాలి. ప్రభుత్వాలు కూడా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చి, విభిన్న రంగాల్లో విద్యార్థులు ఎదిగేలా విద్యా వ్యవస్థను రూపు మాపాలి. విద్య అనేది ఒక ప్రాథమిక హక్కుగా భావించి మనం ఆ హక్కును వినియోగించుకునేలా చేయాలి. చదువుకునే వయసులో వారికి కలిగే భిన్నమైన అభి ప్రాయాలకు కళ్ళెం వేస్తూనే నడవడికను సరిచేయాలి. తలిదండ్రులు, గురువులు కూడా వారు చేపట్టిన ఈ బాధ్యతను రాబోవుతరాలు సాంఘిక న్యాయంగా జీవనం కొనసాగించేటట్టుగా తీర్చిదిద్ది దేశ ప్రగతికి బాటలు వేసే దారులను ఏర్పరచాలి. దీనికి తోడుగా ప్రభుత్వమే చిన్న తరహా పరిశ్రమలకు చేయూతనందించి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో మన దేశ ఉత్పత్తులకు వాటికి సంబంధించిన యంత్రాల, ముడిసరుకు దిగుమతులలో రాయితీలను అందించి నిరుద్యోగ నిర్మూలనకు తగు విధమైన ప్రణాళికలు రూపొందించి ప్రతి పౌరుడి ఆర్థిక భరోసాకీ తగినటువంటి అవకాశాలు కల్పించకపోతే అసహనంతో కూడుకున్న వ్యవస్థలో అందరూ దోషులుగా నిలబడాల్సివస్తుంది.

రాజకీయాలను యువత అవకాశవాద, దోపిడీ వ్యవస్థగా పరిగణించి ఆ వైపుగా జరిగే అన్యాయాలకు స్పందించడం కూడా మానివేసి జరిగే చోద్యంలో కొంతమంది వారి ప్రయోజనాలకు దాసులైపోతున్నారు. ఇదే సమయంలో చట్టాలపై నమ్మకం కోల్పోతున్న సామాన్యుడి ఆలోచన కష్టపడకుండానే సంపాదన మార్గాలను అన్వేషిస్తూ పూర్తిగా సమాజంపై నమ్మకం కోల్పోయే పరిస్థితికి తెస్తున్నాడు. రాజకీయాలకు అతీతంగా నడపాల్సిన సామాజిక అంశాలను వారి స్వార్థాలకు ముడిపెడుతూ పెడదారి పట్టించే ఈ రాజకీయ నాయకులకు వారిపై గల అక్రమాస్తుల, నేరారోపణలపై తగిన శిక్షలు అమలుపరిచి చట్టం అందరికి ఒకే విధంగా వ్యవహరిస్తుందనే నమ్మకం కలిగించకపోతే ఇప్పటికే ఉదాసీనంగా ఉన్న సామాన్యుడి ఆలోచన చచ్చిపోయి ఎవరికీ ఉపయోగంలేని కళేబరంగా మారిపోతే దేశానికి ప్రమాదం కూడా. చట్టసభలలో చట్టాలు సామాన్యుడికే అన్న భావం ఇప్పటికే ప్రజలలో బలంగా నాటుకుపోయింది. ఐతే ఆ పరిస్థితిని చక్కబెట్టడానికి దేశంపై మమకారమున్న ఒక ధర్మబద్ధమైన నాయకుడు పగ్గాలు చేపట్టి పూర్తిప్రక్షాళన చేస్తే తప్ప సామాన్యుడు మన ప్రజాస్వామిక జీవనగతిలో ఫలాలు పొందలేడు.

by
భాను శ్రీమేఘన.
ట్విట్టర్ ఐడి : @ravikranthi9273

## లక్షల కోట్లు దేశం దాటించగలరు..

# జనాలకు మాత్రం మేలు చేయరు

(మొదటిపేజీ తరువాయి)

నా అభిప్రాయాలు మాత్రం స్పష్టంగా బీజేపీ పెద్దలకు వివరిస్తాను. రాష్ట్రంలో క్షీణించిన ఆర్థిక పరిస్థితి గురించి, శాంతి భద్రతలు, అస్థవ్యవస్థ పరిపాలన, తదితర అధ్వాన్న పరిస్థితుల్ని బీజేపీ నేతలకు తెలియచెప్పాను. బీజేపీ విధానాలు ఎలా ఉన్నా నా నిర్ణయంపై వారి స్పందన సానుకూలంగానే ఉంటుందన్న నమ్మకం ఉంది. నేను మోడి గారితో, జాతీయ స్థాయి నాయకులతో బాగా కనెక్ట్ అవుతా, వారితో నేను మాట్లాడే అంశాలు కూడా జాతీయ స్థాయిలోనే ఉంటాయి. రాష్ట్రంలోనూ బీజేపీతో కలిసే పని వేస్తున్నాం. ఇరు పార్టీల మధ్య పొత్తు ఏర్పడిన తర్వాత వెంటనే ఢిల్లీ ఎన్నికలు, తర్వాత కరోనా మిగిలిన రాష్ట్రాల ఎన్నికలు ఇలా షెడ్యూల్ కుదరకపోవడం వల్ల కొన్ని సమావేశాలు జరగలేదు. చిన్నపాటి ప్రణాళికా బద్ధమైన లోపాలు ఉన్నా కూర్చుని మాట్లాడుకుంటే పరిస్థితులు సర్దుకుంటాయి. నేను ఏదైనా విశాల దృక్పదంతో ఆలోచిస్తా. బీజేపీకి జాతీయ స్థాయిలో మంచి బలం ఉంది.

**రాజధాని రైతుల విషయంలో బీజేపీ సానుకూలం**

రాజధాని విషయంలో బీజేపీ అధిష్టానంతో మాట్లాడినప్పుడు రైతులకు అండగా నిలిచారు. స్టీల్ ప్లాంట్ అంశం మీద కూడా మా వాదన బలంగా వినిపిందాం. రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలు, అధ్వాన్న పరిస్థితి కేంద్ర పెద్దలకు కూడా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల మీద కేంద్రం బోక్యం చేసుకోదని వారు అంటున్నారు. విద్యుత కొనుగోళ్ల, తదితర అంశాలు కూడా కేంద్ర పెద్దలకు వివరించా, బిజేపీ, జనసేన సమావేశాల్లో కూడా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ జరిగింది.

**కియా వ్యవహారంతో పెట్టుబడిదారుల్లో అభద్రత**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే విదేశీ సంస్థలు ఇక్కడ ఉన్న పరిస్థితుల మీద అధ్యయనం చేస్తాయి. ఏ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి సురక్షితమో చూసుకుంటాయి, ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలతో అన్ని విషయాల మీద సమగ్రంగా విచారించి ఆ రిపోర్టుల తర్వాత పెట్టుబడులు పెడతారు. ముఖ్యంగా పరిశ్రమల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండరాదు. ఎన్ని పర్యటనలు వేసినా ఆ సంస్థలకు నమ్మకం కలిగించలేనప్పుడు ఉపయోగం ఉండదు. కియా వ్యవహారంతో రాష్ట్రం ఇన్వెస్టిమెంట్ ఫ్రెండ్లీ కాదు అన్న భావన వచ్చేసింది. పెట్టుబడిదారుల్లో అభద్రత వచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వ్యక్తిగా రాష్టానికి పెట్టుబడులు రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా, అయితే పెట్టుబడులు పేపర్ల మీద సంతకాలకే పరిమితం కాకూడదని కోరుకుంటున్నా. ఆ సంతకాలు కార్య రూపం దాల్చినప్పుడు పరిశ్రమలను స్వాగతిస్తా. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని ఇప్పటికే బీజేపీ పెద్దలకు వివరించాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల కేంద్రానికి బాధ్యత ఉంది. నేను చెప్పిన అంశాలను బీజేపీ అధిష్టానం విశ్వసిస్తుందని నమ్ముతున్నాను.

**రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించారా?**

రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశం మీద మాకు స్పష్టత ఉంది. జనసేన, బీజేపీ కలసే జనాల్లోకి వెళ్తాం. పొత్తుల అంశం గురించి నన్ను దాలా మంది అడుగుతున్నారు. నేను ఎప్పుడు ఏం మాట్లాడినా రాష్ట్ర ప్రయోజనాలకు లోబడి మాత్రమే ఆలోచించి మాట్లాడుతాను. రూట్ మ్యాప్ అనే మాట కూడా ఇరు పార్టీల పొత్తు ఎలా ముందుకు వెళ్లాలనే అంశం మీద మాత్రమే ఉంటుంది. అయితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర



అన్యాయం జరిగింది. సగటు వ్యక్తిగా విభజన ఇబ్బంది కలిగించడం, నాయకుల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగానే జనసేన పార్టీ స్థాపించా. ఇక్కడ నాయకులు ఎవ్వరూ హక్కుల న హామీల గురించి మాట్లాడరు. వ్యక్తిగత ప్రయోజనాలు, ఆశించకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం మాట్లాడరా? ఆ దిశగా ఆలోచన చేశారా? ఆంధ్రప్రదేశ్ లో 175 మంది ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఉన్నా ఇలా జరగడం బాధ కలిగించింది. అలాంటి సమయంలో నేను బాధితుల గొంతుకు అవ్వాలనుకున్నా. ఉదయం హైదరాబాదీలో ఓ ఆడపడుచు మాటలు నాకు ఆవేదన కలిగించాయి. కరోనా కారణంగా రెండు సవంత్సరాలు వయసు పెరిగి ఉద్యోగాలు రాని పరిస్థితుల్లో జీవితాలు చిందరవందరయ్యాయి. అలాంటి పరిస్థితులపై చర్చ జరగాలి.

**కౌలు రైతుల కోసం ప్రత్యేక విధానం**

రాష్ట్ర ప్రభుత్వ విధానాలు చివరికి జనసేన పార్టీ చేస్తున్న సాయాన్ని కూడా విమర్శించే స్థాయికి వెళ్లారు. మీరు కొలు రైతులకు గుర్తింపు కార్డులు ఎందుకు ఇవ్వరు. కౌలు రైతు భరోసా యాత్రలో వారి కుటుంబాలను పరామర్శించినప్పుడు కష్టాలు చూసి బాధ కలిగింది. ఎక్కడికి వెళ్లినా కౌలు రైతుల కన్నీరు నన్ను కలచి వేశాయి. నావంతు బాధ్యతగా భావించి వారికి సాయం అందిస్తున్నా. భూమి ఉన్న యజమానికి ఇబ్బంది కలగకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కౌలు రైతుల గురించి ప్రత్యేకమైన ఆలోచనా విధానం ఉండాలి. జనసేన ఆ కోణంలో ఆలోచన చేస్తుంది. భారత దేశం మొత్తం అది అమలు చేయాల్సిన అవసరం ఉంది.

**వైసీపీ చెప్పేదొకటి చేసేదొకటి**

రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు చాలా వరకు నిలిసివేశారు. సీపీఎస్ వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పింది. లక్ష కోట్లు దేశం దాటించే తెలివితేటలు ఉన్నవారు సీపీఎస్ రద్దు చేయలేరా? వాస్తవంగా సీపీఎస్ రద్దుకు చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుంది. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పాం. ఒక మాట చెబితే అది శాసనంగా భావించాలి. వైసీపీ నాయకులు మాత్రం చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉంటుంది. సమస్య మీద చర్చించినప్పుడు ఖచ్చితంగా దానికి బలమైన పరిష్కారం దొరుకుతుంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పిన రాజకీయ నాయకుల్ని బాధ్యుల్ని చేసినప్పుడే అది సాధ్యపడుతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో జవాబుదారితనం కొరవడింది. నాతో సహా ఎవరు ఇచ్చిన హామీ నెరవేర్చకున్నా చర్యలు ఉండాలి. సీపీఎస్ రద్దు టెక్నికల్‌గా కాదు అని ఎలా చెబుతారు. రాజస్టాన్, చత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికే రద్దు చేశాయి. రాష్ట్రం సమస్యల పుట్టగా మారింది. ఈ రోజు ఒక సమస్య మీద మాట్లాడితే... రేపటికి మరో కొత్త సమస్య ప్రత్యక్షం అవుతుంది. మద్య నిషేధం హామీ ఇచ్చారు ఇప్పుడు అమ్ముతున్నారు. రాష్ట్ర విభజన దగ్గర నుంచి రాజకీయ నాయకులు వ్యక్తిగత లాభం కోసం మాత్రమే పని చేస్తున్నారు. విభజన దగ్గర నుంచి నాయకుల విధానాలకు ప్రజలు విసిగిపోయారు. ఈ విషయంలో ఎవరి లెక్కలు వారివి. ఎలాంటి నిర్ణయం తీసుకునా దాని వల్ల ప్రజలు బాగుపడతారా లేదా అన్నదే ఆలోచించాలి. సీనియర్ నాయకులు, మేధావులు అందరూ కూర్చుని రాష్ట్రం లో పరిస్థితి చర్చించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా వైసీపీకి ఓటు వేయడం ఎంత వరకు కరక్టు అనే విషయం ప్రతి ఒక్కరు ఆలోచించాలి. నేను చేసిన ఐదు పదాల మాట వైసీపీ వ్యతిరేక ఓటు చీల్చరాదు అన్న వ్యాఖ్యకు వైసీపీ వాళ్లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. భయం లేదనుకుంటే నా వ్యాఖ్యలు వదిలేయవచ్చు కదా

**బ్యూరోక్రాట్స్ కి వాయిస్ లేదు... చాయిస్ లేదు**

ఆంధ్రప్రదేశ్ కి కేంద్రం డబ్బులు ఇస్తున్నట్టు వైసీపీ వాళ్లు ప్రదారం చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యూరోక్రాట్స్ నలిగిపోతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు అధికారులకు వాయిస్ లేదు... చాయిస్ లేదు అన్న చందంగా ఉన్నాయి. సినిమా టిక్కెట్ల అంశాన్ని కూడా ప్రజలు పెద్ద సీరియస్‌గా పట్టించుకోలేదు. కోడి కత్తి విషయంలో నడిచిన డ్రామా అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆ కేసులో నిందితుడికి ఏదో పదవి ఇచ్చారని కూడా ఈ మధ్య ప్రదారం జరిగింది. శ్రీ వివేకానందరెడ్డి హత్య కేసు విషయాన్ని కూడా ఎన్నో మలుపులు తిప్పారు. ఈ రెండు కేసుల్లో దోషుల్ని మీరు అధికారంలోకి వచ్చాక ఎందుకు శిక్షించలేకపోయారు. కోడి కత్తి, శ్రీ వివేకానందరెడ్డి హత్య కేసులను మీరు బాధ్యతగా తీసుకోవాలి. అలసత్వంగా ఉండటం నేరగాళ్లకు ధైర్యం ఇస్తోంది. లా అండ్ ఆర్డర్ బలంగా లేకపోతే క్రిమినల్స్ రెచ్చిపోతారు. క్రిమినల్స్‌ను పట్టుకోకపోతే మీరే చేసుకున్నారని ప్రజలు నిర్ధారించుకుంటారు.

**ఆ నాలుగు పదాలతో ఎందుకంత కంగారు**

రాష్ట్రం బలంగా ఉంటే జనసేన పార్టీ బలంగా ఉంటుంది. జనసేన పార్టీలో చేరేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా ఒక నిర్ణయం తీసుకుంటా. నేను ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓడిస్తామన్న వైసీపీ ఛాలెంజ్ ని స్వీకరిస్తున్నా. ఇప్పటి వరకు ఎక్కడి నుంచి పోటీ చేయాలనే అంశం మీద నిర్ణయం తీసుకోలేదు. విమర్శలు చేసిన మంత్రులు ఇప్పుడు ఏమయ్యారు. బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవుతాయి. ప్రజలకు సేవ చేయడం కన్నా నన్ను తిట్టడం మీదే కొంత మంది ఎక్కువ దృష్టి పెడుతున్నారు. దానికి ప్రజలే సమాధానం చెబుతారు. రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర ఉంటుంది. అది ప్రజల హృదయాలకు దగ్గరయ్యే విధంగా చేస్తాను. ఎప్పుడు యాత్ర చేయాలన్న అంశం మీద నాకు స్పష్టత ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అనే నాలుగు పదాలతో కూడిన వ్యాఖ్య చేయగానే వైసీప్ నాయకులు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. ఎందుకు కంగారు పడుతున్నారు. తెలంగాణలో కూడా జనసేన పార్టీకి మంచి ఆధరణ ఉంది. అక్కడ 30 సీట్ల వరకు పోటీ చేసే సత్తా ఉంది. 15 స్థానాల్లో విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే మార్పు ప్రజల్లోనూ రావాలి" అన్నారు.

**కరెంట్ కట్**

ఇష్టాగోష్టి మధ్యలో జనసేన పార్టీ కార్యాలయంలో కరెంటు పోవడంతో ఆంధ్రప్రదేశ్ అంధకారంలో ఉందనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? పాత్రికేయులతో సమావేశం సమాచారం రావడంతో కరెంటు తీశారు, కాసేపు చీకట్లోనే చర్చను కొనసాగించి రాష్ట్రంలో పరిస్థితులు ప్రజలకు వివరిద్దాం అన్నారు.

## నారీస్వరం

### జనసేన "రైతు భరోసా యాత్ర"

To the people, Of the people, By the people ఇది ప్రజాస్వామ్య విధానం. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ఏదైనా చేయాలి అంటే ప్రజాక్షేత్రంలో ఎన్నికల బరిలో నిల బడి గెలిచి అధికారం చేపడితే ఒక యంత్రాంగం ద్వారా గెలిపించిన ప్రజల కోసం, ప్రజా ధనాన్ని వారి సంక్షేమం కోసం నిర్ణయాలు చేస్తే ఆ ప్రభుత్వం నడుపుతున్న రాజకీయ పార్టీలకు పేరు, ప్రఖ్యాతులు దక్కుతాయి. ఇది సాధారణంగా జరిగే విషయం అందుకు భిన్నంగా ఒక రాజకీయ పార్టీ అదీ ఓటమి వరించిన పార్టీ అధినేత లాభాపేక్షతోనో, అధికార కాంక్షతోనో రాజకీయ ప్రవేశం చేసి ఉంటే అధికారం అందలేదని ప్రజలకు అందనంత దూరంలో ఉండే వాళ్లు. మళ్ళీ ఎన్నికలప్పుడు వచ్చి శుష్క వాగ్దానాలు చేసి డబ్బు ఏరులుగా పారించి గెలుద్దాం అనుకొనేవాళ్లు, ప్రభుత్వ వైఫల్యాలను చూస్తూ కూడా కాంట్రాక్టులు వస్తాయనో, కావలసినవి సాధించుకోవచ్చని పైకి జనం చూడగా విమర్శిస్తూ లోపల స్నేహ హస్తం అందిస్తూ స్వప్రయోజనాల కోసం సాగుతుంటాయి. ఓడిన పార్టీల ప్రస్థానాలు ఒక్క మాటలో చెప్పాలంటే ఏ రాజకీయ పార్టీ చరిత్ర చూసినా ఏమున్నది చెప్పుకొనేంత గర్వకారణం. అక్రమార్జనల పర్వం సర్వం దౌర్జన్యం దోపిడీల మయం తప్ప. కానీ చరిత్రలో ఎవరూ చేసేందుకు సాహసం చేయని విధంగా కొత్త తరం రాజకీయం అని అన్నట్లు గానే ఓ వైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే సువర్ణాక్షరాలతో లిఖించగలిగే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు జనసేనాని పవన్ కళ్యాణ్.

మార్పు అనేది ఒక్కరితోనే మొదలవుతుంది. ఒక్క అడుగుతోనే ప్రయాణం మొదలు అవుతుందని సంకల్పం పట్టిన సాయుధుడై కదిలాడు. కొత్తతరం రాజకీయ సేద్యం చేస్తున్న కర్షకుడిగా వ్యవసాయం చేస్తూ అప్పుల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల వల్ల బలవన్మరణాల బారిన పడిన కౌలు రైతులకు సాయం అందించే ధైర్యం తానే అడుగులు వేసాడు. అలసిన కుటుంబాలకు ఆదరణ అందించే అన్నగా, తన స్వార్జితంతో అండగా నిలవాలని, అలసిన కుటుంబాలకు ఆదరణ అందించే అన్నగా "కౌలు రైతుల భరోసా యాత్ర" మొదలు పెట్టాడు. అధికారం, అడ్డదారుల్లో ఆర్జన, అక్రమాలు, ఆశ్రిత జన పక్షపాతం, అణిచివేతలు పరమావధిగా కొనసాగే రాజకీయ ముఖచిత్రం మార్చేందుకు తన పంథాలో నడక మొదలుపెట్టారు.

వ్యక్తిగా సమాజం పట్ల, రాష్ట్రం పట్ల, దేశం పట్ల అవసరం ఉన్న ప్రతిసారి బాధ్యతగా స్పందించి ఆర్థిక సహాయం కోట్ల రూపాయల తృణ ప్రాయంగా విరాళాలుగా అందించే పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యల పట్ల మరింత బాధ్యతతో పార్టీ తరుపున సాయం అందించాలని మొదట 5 కోట్ల నిధిని ఏర్పాటు చేశారు.

ఆత్మహత్యలు చేసుకున్న అన్నదాతల కుటుంబాలకు 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించాలని అనంతపురం జిల్లా నుండి మొదటి ప్రయత్నంగా 30 కుటుంబాలకు అందించారు. ఇది గెలిచి అధికారం అందుకొని పరిపాలిస్తున్న ప్రభుత్వం చేయాల్సిన పని పాలకుల వైఫల్యం కారణంగా ప్రతి పక్షంగా నిలబడి ప్రశ్నిస్తూనే పార్టీ తరుపున కౌలు రైతుల కుటుంబాల కన్నీరు తుడిచి పార్టీ తరుపున సాయం అందించి మొద్దు నిద్దుర పోతున్న ప్రభుత్వాన్ని మేలుకొల్పారు. కౌలు రైతుల గోస వినిపించని గుడ్డి చెవిటి ప్రభుత్వానికి కనపడేలా వినపడేలా చేసి ప్రభుత్వం తరపున పరిహారం కూడా అందేలా పోరాటం చేస్తున్నారు. మూడు సంవత్సరాల్లో 3 వేల మంది పైగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసా ఇవ్వబోతున్నారు. ఈ నిస్వార్థ ప్రయత్నం ప్రాణాలు కోల్పోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఆసరా నింపే భరోసా నింపుతూ విజయవంతం అవ్వాలి. మరణించిన కౌలు రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలి.

ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజం "జనం కోసమే జనసేన"

– టీం నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## రైతులను దోచుకోవడానికి మనసెలా వస్తోంది?

కేంద్రాలు ఎందుకు? ఆర్బీకేల్లో ధాన్యం అమ్మడానికి వెళ్ళిన రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు ఇప్పటికే మా పార్టీ దృష్టికి వచ్చాయని తెలిపారు. అవి దళారులకు నిలయాలుగా. మారిపోయాయని తెలిపారు. రైస్ మిల్లర్లు రైతుల ఇక్కట్లను ఆసరాగా చేసుకొని గిట్టుబాటు ధర ఇవ్వడం లేదన్నారు. రైతుల ఆధార్ వివరాలు నమోదు చేయకుండా మిల్లర్లు, రైతు భరోసా కేంద్రాల నిర్వాహకులు, పౌర సరఫరాల శాఖ చేస్తున్న మాయ వల్ల అన్నదాతలు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేల మంది రైతుల చిరునామాలు గల్లంతు చేసి కుంభకోణానికి తెర తీసిన విషయాన్ని వైసీపీ ఎంపీ కూడా వెల్లడించి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ప్రభుత్వం తేలిగ్గా తీసుకుందని తెలిపారు. ఇది ఒక సమస్యే కాదు అని ఉన్నతాధికారులు, మంత్రులతో చెప్పించడం ద్వారా ఈ కుంభకోణంలో ఉన్న పెద్దలెవరో అర్థమవుతోందన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించి సకాలంలో సొమ్ములు చెల్లించాల్సిన పౌరసరఫరాల శాఖ మిల్లర్ల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. ఫలితంగా రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు గోనె సంచులు ఇవ్వరు, రవాణా ఛార్జీలు ఇవ్వరు... ఆ బాధలు రైతులేపడుతూ ధాన్యాన్ని చేరిస్తే, సొమ్ములు కూడా ఇవ్వడం లేదు. తొలకరి పంట సమయం మొదలవుతోందన్నారు. వారికి పంట పెట్టుబడులు అవసరమని తెలిపారు. సకాలంలో ధాన్యం అమ్మిన డబ్బులు ఇవ్వకపోతే ఎలా? ధాన్యం కొనుగోలులో అక్రమాలపై జనసేన పార్టీ పోరాడుతుందన్నారు. రైతులకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.

## అట్టహాసంగా అనంతపురం జిల్లా మహిళా కార్యాలయం ప్రారంభోత్సవం

రవికుమార్, రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి నూతన మహిళా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో వీర మహిళా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాయలసీమ మహిళా రీజనల్ కోఆర్డినేటర్లు పాల్గొని మహిళా సాధికారత, జనసేన పార్టీలో మహిళల పాత్ర, పార్టీ బలోపేతానికి వీర మహిళల కృషి వంటి పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం పెండ్యాల శ్రీలత, పెండ్యాల హరి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలంలోని జనచైతన్య కాలనీకి చెందిన పలువురు ముస్లిం మత పెద్దలు, మహిళలు, యువకులు ఇతర పార్టీల నుంచి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, మరణించిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ విధానాలు, అప్పు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడానికి షణ్ముఖ వ్యూహం వంటి పవన్ కళ్యాణ్ గొప్ప ఆలోచన విధానాలను చూసి జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యులు పసుపులేటి పద్మావతి, ఆకుల వనజ, హసీనా బేగం, సభాధ్యక్షురాలు కాశెట్టి సావిత్రి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, నగర అధ్యక్షులు బాబు రావు, రాయదుర్గం ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్, జిల్లా కార్యదర్శులు కాశెట్టి సంజీవ రాయుడు, హొప్పా చంద్రశేఖర్, రాపా ధనుంజయ, అవుకు విజయ్, కోన చంద్ర శేఖర్, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, వీర మహిళలు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు, కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం నేర్చుకోండి

### మధుసూధన్ రెడ్డి



**ధర్మవరం (జనస్వరం) :** ప్రగల్భాలు చెప్పటం మానుకోని ప్రజలకు సేవ చేయ డం నేర్చుకోమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఐ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా సభలో ఏం మాట్లాడుతున్నాడో తెలియక అయోమయ స్థితిలోకి వెళ్ళిపోయాడన్నారు. పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర విజయవంతం అయినప్పటి నుండి ఏదో ఒక సభ పెట్టి పవన్ కళ్యాణ్‌ని తిడుతున్నారు. రైతులకు మీ ప్రభుత్వంలో ఏమి చేస్తున్నారో రైతులకు బాగా తెలుస్తోందన్నారు. ఇసుకను ప్రజలకు ఫ్రీగా ఇస్తామన్నారు ఎంతమందికి ఇచ్చారు? ఇసుకను దోచుకుని దానితో వ్యాపారం చేస్తున్నారు. మీకు ఎవరైతే అనుకూలంగా ఉంటారో వారికి కాంట్రాక్ట్ ఇచ్చి వారితో మీరు బిజినెస్ చేస్తున్నారు. రాష్ట్రంలో రెండున్నరేళ్లలో 2112 మంది కౌలు రైతులు చనిపోతే 718 మంది మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని అంటారు. పవన్ కళ్యాణ్ రైతుల ఇంటి దగ్గరకే వెళ్లి 1 లక్ష రూపాయలు సహాయం చేశాక కొంత మంది అకౌంట్స్‌లోకి 7 లక్షలు వేసి వారికి ఎప్పుడో సహాయం చేశాం.. ఎవరి కి పెండింగ్ లేవని చెప్పుకుంటారు. రైతులు, భవన కార్మికులు మీకు ఓటు వేసి నట్టేట మునిగిపోయారు. పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు సహాయం చేస్తుంటే సిబిఐ దత్తపుత్రుడు జీర్ణించుకోలేక లక్షల రూపాయలు సభలు పెట్టుకొని ఈ విమర్శలు చేస్తున్నారు. 3 సంవత్సరాల్లో ఈ పథకాలు చేశాం ఆ పథకాలు చేశాం అంటూ ప్రజలను రైతులను మోసం చేశారు ఎక్కడైనా రోడ్ లు వేసారో చూద్దాం రండి రాష్ట్రంలో రోడ్లు బాగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది చెందుతు న్నారు. ప్రస్తుతం ప్రజలు సిబిఐ కేసులు లేని ముఖ్యమంత్రిని కోరుకుంటున్నారు. మీ ఎమ్మెల్యేలు ఏం విజయాలు సాధించాలని గడపగడపకు వెళ్ళమ న్నారు, కొన్ని గ్రామాల్లో మీ ఎమ్మెల్యే లను తరిమి తరిమి కొట్టారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే కుల,మత అని తేడా లేకుండా మేము అందరినీ సమానంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్లూరు దాసరి రామానజనేయులు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, ధర్మ వరం రూరల్ మండల కన్వీ నర్ డీ.నాగ సుధాకర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్య దర్శి దూది జయ రామాంజనేయులు, నాయుడు నాయక్, కోటికి రామాంజి, పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "కౌలురైతు భరోసా యాత్ర" పోస్టర్లను ఆవిష్కరణ



**గుంతకల్లు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన కౌలురైతు భరోసా యాత్రను క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు గుంతకల్లు జనసైనికులు, నాయకులు తయారు చేయించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. తదనంతరం జన సైనికులు సహకారంతో గుంతకల్లు పట్టణంలోని వివిధ చోట్ల గోడ పత్రికలను అతికించారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేన అధినేత పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన, కౌలు రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రారంభించిన కౌలు రైతుల భరోసా యాత్ర, కార్యకర్తల కోసం ఆయన తీసుకువచ్చిన క్రియాశీలక సభ్యత్వం (5 లక్షల ప్రమాద బీమా) లాంటి కార్యక్రమాలను ప్రజలందరికీ తెలియజేసే విధంగా అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభుత్వ ఏర్పాటే ధ్యేయంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు సంధ్య, సుజాత, ఈరమ్మ, మాధవి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండి శేఖర్, సుబ్బయ్య, పాండు కుమార్, దాదు జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ నిస్వార్థ జనసైనికులు పామయ్య, మంజునాథ్, రమేష్ రాజ్, రవితేజ, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, సంజీవ్, కొనకొండ్ల శివ, రంగా, సత్తి, శివ, తిమ్మాపురం శివ, కాజా, దాదా, మధు, సూరి, మధు, శీనా, ఆటో పాండు, కసాపురం నంద, వంశీ, ముత్తు, మంజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు

**ఆమదాలవలస, (జనస్వరం) :** పెద్ద పాలెం గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జనసేన నాయకుడు మురాల మిన్నరావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో పాల్గొని కార్యకర్తలను, వీరమహిళలను ఉద్దేశించి నియోజక వర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ప్రసంగించారు.

అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పెద్ద పాలెం గ్రామంలోని 85 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు.

ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి జెడ్పీటీసీ అభ్యర్థి పైడి మురళీ మోహన్, కొండ వలస గ్రామ వీర మహిళ తోట సునీత, మండలనాయకులు రమణ, ముద్దాడ సత్యనారాయణ, జనార్ధన, రామకృష్ణ, వాసు, సంతోష్, శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సిటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి "పవనన్న ప్రజాబాట"

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ముఖ్య మంత్రిగా చేసుకోవడమే లక్ష్యం అంటూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట నెల్లూరు సిటీ 3వ డివిజన్ మైపాడు రోడ్డు వేణుగోపాలనగర్ ప్రాంతంలో జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా 3వ డివిజన్ జనసేన పార్టీ కార్యకర్తలు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నిలు వెత్తు కటౌట్ ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసారు. నెల్లూరు నగర క్రియాశీలక నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేతంరెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఇంటింటికి తిరిగే పవనన్న ప్రజాబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి పలు కుటుంబాలను పలుకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే లక్ష్యంతో తాము ప్రారంభించిన పవనన్న ప్రజాబాటకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్‌కి ఇద్దాం అని ఓటేసిన వారెవరూ ఈ సారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. మూడేళ్లు మంత్రిగా చేసిన నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు సిటీ నియోజక వర్గానికి చేసింది శూన్యం అని అన్నారు. 2009, 2014, 2019 ఎన్నికల్లో నెల్లూరు సిటీ ప్రజలు అనిల్‌కి ఓటేశారని, 2009లో ఆస్తులు అమ్ముకున్నానన్న అనిల్ ఇప్పుడు 500 కోట్ల రూపాయలకు పైగా అక్రమంగా సంపాదించారని విమర్శించారు. గత ఎన్నికలపుడు పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ అసలు తమకు పోటీయే కాదని మాట్లాడిన సీఎం జగన్ ఆనాడు పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హననానికి పాల్పడే చర్యలు చేశారని, కానీ ఇప్పుడు మాత్రం ప్రతి రోజూ పవన్ కళ్యాణ్ గారిని కలవరిస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ పవన్ కళ్యాణ్‌ని దత్త పుత్రుడు అని అంటున్నారని, రాష్ట్రం దాటి బయటకు వెళ్ళాలంటే తల్లిదండ్రుల అనుమతి అడిగినట్లు సీఎం జగన్ సీబీఐ అనుమతి అడగాలని, కనుక సీబీఐకి దత్తపుత్రుడు జగన్ అని విమర్శించారు. అయినా సీఎం జగన్ తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని దత్తపుత్రుడు అని అంటుంటే రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వల్ల దగా పడ్డ ప్రతి కుటుంబం పవన్ కళ్యాణ్‌ని తమ ఇంటి బిడ్డగా దత్తత తీసుకొం టున్నారని, ఆ రకంగా పవన్ కళ్యాణ్ ప్రతి ఇంటికి దత్తపుత్రుడుగా మారారని, ఆ ప్రచారాన్ని ప్రతి రోజూ సీఎం జగన్, వైసీపీ నాయకులు చేస్తున్నారని కేతంరెడ్డి దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, ఏటూరి రవి, కాకు మురళి రెడ్డి, ఉడాలి సూర్య నారాయణ, శ్రీకాంత్, జీవన్, సంతోష్, అమంచర్ల శ్రీకాంత్, జఫర్, కుక్క ప్రభాకర్, సాయి, హేమంత్ రాయల్, ఈశ్వర్, చరణ్, వీరమహిళలు ఆలియ, శిరీష రెడ్డి, ఝాన్సీ.. తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన సాయం



**భీమిలి (జనస్వరం) :** భీమిలి నియోజకవర్గం పెదనాగయ్యపాలెం పంచాయితీలో గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో బొద్దు నర్సింగ్ కుటుంబం ఇల్లు కోల్పోయారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ కిరణ్ చిన నాగమయ్యపాలెం జన సైనికుడు బొద్దురాజుకు తెలిపారు. ఏదో విధంగా ఆ కుటుంబానికి సహాయపడాలన్న సంకల్పంతో విద్యార్థి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ తో కిరణ్ మాట్లాడి వారి ద్వారా ఈ పేద కుటుంబానికి ఇల్లు కట్టుకోవడానికి అవసరం అయిన అన్ని వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయపడిన ఆ సంస్థకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. అదే విధంగా పంచాయితీలో పని చేసిన ప్రతీ యువకులకు, జనసైనికులు కూడా కొంత వరకు సాయం అందించారు. అందరికీ బొద్దు నర్సింగ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గడప గడపకూ వచ్చే వైసీపీ నాయకులను నిలదీయండి

**త్యాడ రామకృష్ణ**



**విజయనగరం (జనస్వరం) :** అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం పూర్తిగా విఫలం అవుతుందని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటన ద్వారా అధికార పార్టీపై ధ్వజమెత్తారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఏ గడపకు వెళ్ళినా విజయనగరంలో నిలదీయని జనం లేరని, గడప గడపకు వస్తున్న అధికార పార్టీ నాయకులను గడప గడపకు చివాట్లు పెట్టి ప్రజలు వెళ్ళగొడుతున్నారన్నారు. అధికారం కోసం ఎన్నో మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్టు ఉందని, ఎన్నో హామీలు ఆశ కల్పించి అన్నిటినీ తుంగలోకి తొక్కి పాలిస్తున్న జగన్ రెడ్డిని గద్దె దింపేందుకు సన్నద్ధంగా ఉన్న ప్రజలు ఇంటి ముందుకు ఆయా ప్రజా ప్రతినిధి కనపడగానే ఆ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నరని జనసేన నాయకులు బాలు ధ్వజమెత్తారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన జగన్ ను జనం ఛీ కొడుతున్నారని, ప్రతిపక్షంలో వున్నప్పుడు నిత్యావసర ధరల కోసం ఎన్నో మాటలు మాట్లాడిన జగన్ అధికారంలోకి వచ్చాక దశలవారీగా సామాన్యులు కొనలేని విధంగా పెంచుతూ పోతున్నారని, రోడ్ల కోసం ఇక చెప్పక్కర్లేదని, రాష్ట్రంలో ఏ మూలకు వెళ్ళినా అస్తవ్యస్తంగా రోడ్లన్నీ ఉన్నాయన్న సంగతి ప్రజలందరికి తెలుసునని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు పంచుతున్న డబ్బులకు ఎన్నో రెట్లు పెంచిన పన్నులు, ధరల రూపంలో పిండుకుంటుందన్నారు. కరెంట్ చార్జీలు, బస్ చార్జీలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విధాలుగా ప్రజల్ని పీడిస్తూ యువతకు ఉద్యోగాలు ఇస్తానని, సంవత్సరానికి ఒక జాబ్ కేలండర్ అని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక యువతను కనీసం పట్టించుకునే పరిస్థితిలో కూడ ఈ జగన్ ప్రభుత్వం లేదని, ఇవన్నీ ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను పోలీసులను వుసిగొలిపి వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ.. మూడు సంవత్సరాలలో ఇంత దారుణమైన పరిపాలన ఏ ప్రభుత్వంలోని చూడలేదని అవాక్కవుతున్న ప్రజలే గడప గడపకూ వైసీపీ అంటూ వచ్చే వైసీపీ నాయకులను నిలదీయాలన్నారు.

## పార్టీలోకి భారీగా చేరికలు



**గుంతకల్ (జనస్వరం) :** జనసేనాని సిద్ధాంతాలకు ఆకర్షితులై గుంతకల్ లోని పలుకాలనీలు, గ్రామాలకు చెందిన యువత సుమారు 40 మంది జనసేన పార్టీలోకి చేరారు. జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన, కౌలు రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రారంభించిన కౌలు రైతుల భరోసా యాత్ర, కార్యకర్తల కోసం ఆయన తీసుకువచ్చిన క్రీయాశీలక సభ్యత్వం లాంటి నిర్ణయాలు సుమారు 40 మంది యువకులు జనసేన పార్టీలో చేరారన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన పలువురు యువకులు, సీనియర్ నాయకులు మాట్లాడుతూ 2024 లో "ప్రజా ప్రభుత్వం" జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పాటు చేసే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ చేస్తున్న పోరాటాలను, నిస్వార్ధ సేవలను, కౌలు రైతు కుటుంబాలకు అండగా నిలబడిన తీరును క్షేత్రస్థాయిలో గ్రామగ్రామాన తెలిసేవిధంగా అలాగే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ ప్రజలను నిత్యం చైతన్య పరుస్తూ సామాన్యులకు అండగా జనసేన పార్టీ ఉండేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు సంధ్యా, సుజాత, ఈరమ్మ, మాధవి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండి శేఖర్, సుబ్బయ్య, పాండు కుమార్, దాదు జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ నిస్వార్ధ జనసైనికులు పామయ్య, మంజునాథ్, రమేష్ రాజ్, రవితేజ, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, రంగా, సత్తి జాన్, శివ, తిమ్మాపురం శివ, కాజా, దాదా, మధు, సూరి, మధు, శీనా, ఆటో పాండు, కసాపురం నంద, వంశీ, ముత్తు, మంజు, తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలులో..**



మేదరమెట్ల ఎస్సీ కాలనీ నుండి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి శైలజ, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందన్నారు. మీ ప్రాంతంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. పార్టీలో చేరిన వారి పేర్లు బుర్రి తేజ, గోగులమూడి శశికాంత్, యరమాల సునీల్, అద్దంకి వాసు, దేవరపల్లి హరీష్, రాయపూడి క్రాంతికుమార్, దాట్ల కోటేశ్వరరావు, నూకతోటి ప్రభుదాసు, ముత్తానపల్లి సురేఖ, శెట్టి అరుణ, నూకతోటి అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## అఖిలపక్ష సమావేశంలో జనసేన పార్టీ నాయకులు


**అనకాపల్లి (జనస్వరం) :** నక్కపల్లి మండలం మూలపర్ర గ్రామంలో అఖిలపక్షంతో ఏర్పాటు చేసిన విశాఖ – చెన్నై కారిడార్ భూ నిర్వాసితుల సభలో జనసేన తరపున జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, పలువురు పార్టీ నాయకులకు పాల్గొన్నారు. అనంతరం గెడ్డం బుజ్జి మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో బాధితుల తరుపున న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. శివదత్ మాట్లాడుతూ నిర్వాసితుల భూములకు జనసేన పార్టీ తరుపున పూర్తి స్థాయి మద్దతు పోరాటం చివరి వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గబ్బర్ సింగ్, శంకర్ రావు, తాతారావు, గోవింద రాజులు, పిక్కి గోవిందు, బాడే శ్రీను, పీక్కి స్వామి, నూకరాజు, రాజుసూర్య, నల్లల రాజు, రత్నాజీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌలు రైతు భరోసా యాత్ర - పోస్టర్ ఆవిష్కరణ



**జగ్గయ్యపేట (జనస్వరం) :** జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర సందర్భంగా జనసేన పార్టీ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు కౌలు రైతు భరోసా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి బాడీసా మురళీకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి పవన్ కళ్యాణ్ ముప్పై కోట్ల రూపాయలతో మూడు వేల మంది రైతులకు ఆర్థిక సహాయం అందించబోతున్నారని కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో తెలుగువారి నూతన సంవత్సర ఉగాది రోజున పవన్ కళ్యాణ్ చనిపోయిన కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారన్నారు. రాష్ట్ర రైతుల పట్ల, వ్యవసాయం పట్ల పవన్ కళ్యాణ్ గారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఇప్పటివరకు రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులని చూసాం కానీ తన కష్టార్జితంతో చనిపోయిన రైతుల కుటుంబాలను ఆదుకోవడం అనే ఉద్దేశంతో ఎంతో ఉదార స్వభావంతో ముందుకు వచ్చిన మా నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వ్యవసాయ రంగం కుదేలైందని వ్యవసాయ రంగానికి సరైన ప్రోత్సాహం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌలు రైతుల కుటుంబాలకు ఏడు లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల అధ్యక్షులు తులసి బ్రహ్మం, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు తునికపాటి శివ, జనసైనికులు గోపి, నాగయ్య, దేవా తదితరులు పాల్గొన్నారు.

## తాడేరు వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలి



**పశ్చిమగోదావరి, (జనస్వరం) :** అసమర్థత పాలనతో జగన్ ప్రభుత్వం నడుస్తుందని, కేసులు పెట్టడంపై ఉన్న దృష్టి అభివృద్ధిపై పెట్టాలని జనసేన జిల్లా అధ్యక్షులు, భీమవరం నియోజకవర్గం ఇంఛార్జి కోటికలపూడి గోవిందరావు (చినబాబు) విమర్శించారు. స్థానిక తాడేరు రోడ్డులో ఉన్న వంతెనను వెంటనే నిర్మాణం చేపట్టాలని వంతెన వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చినబాబు మాట్లాడుతూ రెండేళ్ళ అయిన ఈ వంతెన నిర్మాణం చేపట్టక పోవడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే ఈ పనులలో జాప్యం చేస్తున్నారని, టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని, ఆయన అసమర్థత వల్లే అభివృద్ధి పనులు అగిపోతున్నాయన్నారు. 30 వేల మందికి ప్రధాన రహదారి అయిన తాడేరు వంతెనను నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, పార్టీ నగర అధ్యక్షుడు చెన్నమల్ల చంద్రశేఖర్, భీమవరం మండల అధ్యక్షులు మోకా శ్రీను, టౌన్ సెక్రెటరీ సుంకర రవి, నాయకులు బండి రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ వానపల్లి సూరిబాబు, ఉండవల్లి శ్రీను, తిరుమల కృష్ణ, బాలాజీ, అరేటి వాసు, తాతాపూడి రాంబాబు, గంధం పెదబాబు, పాండు రంగరాజు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం సభ్యులు సమావేశం



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఐటీ విభాగం ఛైర్మన్ మిరియాల శ్రీనివాస్ తో రాష్ట్ర ఐటీ విభాగం కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల ఐటీ విభాగం కో ఆర్డినేటర్‌లు కలిశారు. భవిష్యత్ లో పార్టీకి ఐటీ విభాగం సేవలు ఎలా అందించగలం 2024లో పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేయడం కోసం ఎలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట ఐటీ కమిటీ సభ్యులు వుయ్యాల శ్రీనివాస్, పసుపులేటి వెంకట సంజీవ, చవ్వాకుల కోటేష్, సుధీర్, జి క్రిష్ణ మోహన్, జిల్లా కో ఆర్డినేటర్ లు సల్లా గవాస్కర్, వెంకటేష్ యాపరాల, నక్కల శివ క్రిష్ణ, శ్యామ్ సుందర్, లక్ష్మీకాంత్ రెడ్డి, గాలిదేవర తామేష్, వివేక్ నేరుసు, రవి క్రిష్ణ పాల్గొన్నారు.

## టీం పిడికిలి పోస్టర్ విడుదల



**చీపురుపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రైతులను ఉద్దేశించి చేస్తున్న రైతు భరోసా యాత్ర విజయవంతం అవుతోందని చీపురుపల్లి నియో జకవర్గ జనసైనికులు అన్నారు. రైతు భరోసా యాత్ర సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో చీపురు పల్లి 3 రోడ్ల కూడలిలో టీం పిడికిలి పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేష్, బోడసింగి రామకృష్ణ, అగురు వినోద్, బైరెడ్డి మదు, హెచ్ చర్ల లక్ష్మీ నాయుడు, గంట్యాడ భాస్కర్ రావు, గొర్లె శ్రీను, తూలిగా అప్పల నాయుడు, సురేష్, పాలూరు రమేష్, కనక రాజు, కిరణ్, కనక రాజు, ఏనేతలు అప్పలనా యుడు, కాపు శంబాం, ఇప్పలవలస, పురే వలస తదితర జన సైనికులు అందరూ పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

**కదిరి (జనస్వరం) :** కదిరి టౌన్ 34 వ వార్డు కమిటీ గురించి, వార్డు పరిధిలోని వీవర్స్ కాలనీ, పిల్లవంక కాలనీ, దేవనంద్ కాలనీ, వికలాంగుల కాలనీ, పార్థసారథి కాలనీలో నెలకొన్న సమస్యలు రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, తాగు నీరు, సరిగా లేక రాత్రిళ్లు పాములు ఇళ్ళలోకి వచ్చి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు త్వరలోనే కార్యాచరణ రూపొందించి వాటిపై జనసేనపార్టీ తరుపున పోరాడతామని తెలియజేస్తున్నామని కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ అన్నారు.



### పీలేరు జనసేన నాయకులపై
## వైసీపీ నాయకులు కక్షసాధింపు చర్యలు



**పీలేరు, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా, పీలేరు నియోజకవర్గం, వాయల్పాడు జనసేన మండల కమిటీ సభ్యులు పత్తేపురంకి చెందిన బాలు, శివ, నరేష్ ని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, వైసీపీ నాయకులు ఉద్దేశపూరితంగా, కక్షసాధింపు చర్యలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లకు సంబం ధించిన బిల్లులను రాకుండా ఇబ్బందులకు గురి చేయటమే కాకుండా వైసీపీకి మద్దతు ఇవ్వాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకు న్న జనసేన పార్టీ పీలేరు ఇంచార్జ్ బెజవాడ దినేష్ బాధితుల ఇంటికి వెళ్లి ధైర్యం నింపి, జనసేన పార్టీ ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటుంది అని భరోసా ఇచ్చి చట్టప్రకారం లబ్ధిదారులకి రావాల్సిన బిల్లులను వచ్చేలా అధికారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చిత్తూరు జిల్లా కార్యదర్శి ఆర్కే బాటసారి, వాయల్పాడు మండల ఇంచార్జి మం డెం కిషోర్, ఉపాధ్య క్షుడు అమ్మిట్టి సందీప్ కుమార్, నిమ్మనపల్లి మండల ఇం చార్జి ప్రదీప్ సింగ్, మండల కమిటీ సభ్యులు దేపాని ప్రభాకర్, భాస్కర్, హర్ష, పవన్, ప్రశాంత్, బాలరాజు, గురు ప్రసాద్, వేణు, దిలీప్, సాయి, భరత్, బాలాజీ, ధనుష్, సుకుమార్, రాజ్ కుమార్, రెడ్డి శేఖర్, ప్రసాద్, ప్రియాంక పాల్గొన్నారు.

## అత్తిలిలో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల



**అత్తిలి (జనస్వరం) :** టీంపిడికిలి వారు పంపిన కౌలురైతు భరోసా యాత్ర పబ్లిష్ పోస్టర్స్‌ను తణుకు నియోజకవర్గం అత్తిలి మండలం ఉరదాళ్ళపాలెం గ్రామంలో గ్రామ జనసేన నాయకులు గోలి నరసింహారావు, గ్రామ రైతులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్లును గ్రామంలో పలు చోట్ల అంటించారు. అలాగే రైతులకు ఎల్లప్పుడూ జనసేన పార్టీ అండగా ఉంటుం దని నరసింహారావు రైతులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ జన సైనికులు పాల్గొన్నారు. ఈ పోస్టర్లుకు రూపకల్పన చేసి ప్రతి ఒక్కరికి తెలియ చేసేలా కృషి చేసిన రాజ మైలవరపుకి అండ్ టీంపిడికిలి సభ్యులు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

### మరణించిన జనసైనికుడి కుటుంబానికి
## నిత్యావసర సరుకులు పంపిణీ



**నిడదవోలు (జనస్వరం) :** ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామంలో 5 నెలలు క్రితం జనసైనికుడు మేడపాటి దుర్గాప్రసాద్ చనిపోయారు. ఆరోజు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియ సౌజన్య ప్రతి నెల మేడపాటి దుర్గాప్రసాద్ కుటుంబానికి కావలిసిన నిత్యావసర సరుకులు ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 3వ నెల కూడా అందజేశారు. ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండల ప్రెసిడెంట్ విరమళ్ళ బాలాజీ, నిడదవోలు ఏఎన్ఆర్, సదా వెంకిట్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పీఠమెక్కి 36 నెలలు అవుతున్నా 36 కిలోమీటర్లు రోడ్లు వేయని సిబిఐ దత్తపుత్రుడు




**నెల్లూరు (జనస్వరం) :** గుంతలమయం అయిన రోడ్లను పూడ్చాలని, గ్రామాల కనెక్టివిటీ రోడ్లను మెరుగు పరచండని అంటూ జనసేన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అసని తుఫాను కారణంగా పడిన ఓ మోస్తరు వానలకే తూ మంత్రగా వేసిన రోడ్లన్నీ చిధ్రం అయ్యాయి. తాత్కాలికంగా వేసిన రోడ్లన్నీ మళ్ళీ గుంతల మయం అయ్యాయి. గతంలో ఇదే మాదిరిగా రోడ్లు అధ్వానం రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది అని నిరసన చేపట్టిన జనసేన నాయకులపై కేసులు పెట్టడం తప్పితే ఉద్దరించిది ఏమిలేదుని నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నామమాత్రంగా వేసిన రోడ్లు కొట్టుకుపోయాయి. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు సంవత్సరాలలో తాత్కాలికంగా గుంటలు పూడ్చటమే కానీ, శాశ్వత రోడ్ల ఏర్పాటు చేయటంలో విఫలమైంది. గ్రామాల కనెక్టివిటీ రోడ్లు అయితే మరింత అధ్వానంగా మారి రాకపోకలకు అంతరాయంగా ఉన్నవి. నెల్లూరు రూరల్ కార్పొరేషన్ పరిధి స్థానిక హరనాధపురంలో అయితే రోడ్లపై గుంటలు లోయల్ని తలపిస్తున్నాయని అన్నారు. స్థానికులు తరచుగా ప్రమాదాలు జరుగుతుండటంతో గుంతలకి అడ్డంగా పూలకుండీలు పెట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామాల కనెక్టివిటీ రోడ్లు నిర్మాణం చేపట్టినకలెవెల పాళెం వంటి గ్రామాల రోడ్లు కూడా తాత్కాలికమైన రోడ్లే శాశ్వత మైనవి కావు. జిల్లా లోని పలు గ్రామాల కనెక్టివిటీ రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారై గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నరక కూపాలుగా తయారైన రోడ్లను ప్రభుత్వం స్పందించి రోడ్లను త్వరితగతిన రిపేర్లు,నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ సూచ నలతో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జనరల్ సెక్రెటరీ గురుకుల కిషోర్ నెల్లూరు రూరల్ మండల ప్రెసిడెంట్ కాటంరెడ్డి జగదీష్ రెడ్డి, ఐటీ వింగ్ సభ్యుడు అనుదీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 33వ డివిజన్ జనసేన నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు



**విజయనగరం (జనస్వరం) :** నియోజకవర్గం స్థానిక అయ్యన్నపేట 44వ డివిజన్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ముఖ్య అతిధిగా విచ్చేసి.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఒక్క సీటు రాకపోయినా సరే నిత్యము రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాస్వామ్యంలో ఉండే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు.. ఇదే విధంగా విజయనగరం నియోజకవర్గంలో డివిజన్‌లో జనసేన పార్టీ కార్యాల యాలు ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన అయ్యన్నపేట గ్రామ జన సైనికులకు, విజన్ హెల్త్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం హెల్త్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా నాయకులు లాలిశెట్టి రవితేజ, మాత గాయత్రి, లోకల్ బాయ్ ప్రసాద్, మండల ఇన్ఛార్జ్ చంద్ర నాయుడు, చక్రవర్తి, ఆయన పేట డివిజన్ నాయకులు పతివాడ చంద్రశేఖర్, ఆధార్ మురళి, స్వామి, ఆనంద్ కుమార్, కాళీ బాబు, కోట్ల సురేష్, శేఖర్, సన్యాసిరావు, గోవి ంద్, భాస్కర్ రావు, రమేష్, సత్యనారాయణ, రాము, అయ్యన్న పేట డివిజన్ జనసైనికులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని మెడికల్ క్యాంపు విజయవంతం చేశారు.

## కౌలు రైతులకి ప్రభుత్వం పొలాలు పంపిణీ చేయాలి



**నెల్లూరు (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీనివాస్ భరత్ మాట్లాడుతూ గ్రామాల్లో పొలాలు లేని రైతులు కౌలుకి పొలాలు తీసుకుని పంట దిగుబడి ఆశించినంత రాక కౌలు కట్టుకోలేక పెట్టుబడులు కోసం వడ్డీలకు డబ్బులు అప్పు తెచ్చుకుని పడుతున్నారు. అదే సొంత పొలాలు వుంటే వారికి సీఎం కిసాన్, రైతు భరోసా, క్రాప్ లోన్‌లు, బోర్ సదుపాయాలు, వ్యవసాయ పరికరాలు, సాయిల్ టెస్ట్ చేయించి ఏ పంట వేయాలో అగ్రికల్చర్ అధికారులు ద్వారా తెలుసుకుని వేయడం ఎల్ల రైతు నష్టపోడని అన్నారు. కౌలు కట్టాల్సిన అవసరం, నీటి కోసం ఇబ్బందులు, పెట్టుబడులు కోసం ఇబ్బందులు, పంట నష్టం ప్రభుత్వంపై ఆధార పడే పరిస్థితి దాదాపు ఉండదన్నారు. పంటకి గిట్టుబాటు ధర ఉంటే ఇక రైతు నిల దొక్కుకున్నట్టేనని భూములు లేని కొన్ని వేల మంది యువరైతులకు ఎకరా చొప్పున ఇచ్చినా వారి జీవితాల్లో వెలుగు నింపిన వారవుతారన్నారు. ఉద్యోగాలు లేని ఎందరో నిరు ద్యోగులకు కూడా సొంత భూమి ఉంటే వ్యవసాయం చేసుకొని బతుకుతారు. తద్వారా యువత ప్రకృతి వ్యవసాయం పై మక్కువ చూపే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా ఆలోచించగలసిందిగా వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని జనసేన పార్టీ తరపున కోరుతున్నామన్నారు.

# కౌలు రైతు భరోసా యాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**ఉదయగిరి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా టీమ్ పిడికిలి వారు రూపొందించిన వాల్ పోస్టర్లు, ఆటో స్టిక్కర్లను ఉదయగిరి నియోజకవర్గ జనసైనికుల ఆధ్వర్యంలో ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎంతో మంది కౌలు రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వారికి భరోసా కల్పించి వారికి అండగా ఉండాలి అనే ఉద్దేశంతో జనసేన కౌలు రైతు భరోసా యాత్ర కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, నియోజకవర్గ నాయకులు, నిమ్మలపల్లి రామ చైతన్య, మండల ఇంచార్జ్ కల్లూరి సురేంద్ర రెడ్డి, కొండాపురం మండల ఇంచార్జి ఆకుల వెంకట్, కలిగిరి మండల ఇంచార్జి దిలీప్ కుమార్, జనసేన నాయకులు గాదె నరేంద్ర, వాహిద్, హరికృష్ణ, శుభాని, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్కో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నెల్లూరు జనసేన నాయకుల నిరసన



**నెల్లూరు (జనస్వరం) :** 5నెలలుగా జెన్కో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసనలు చేస్తున్న ఉద్యోగులకు మద్దతుగా జనసేన పార్టీ తరఫున జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ సూచనలతో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుకూరులో వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ముడి సరుకులు ఇవ్వండి ప్రైవేటు సంస్థల కంటే తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేస్తామని సిబ్బంది అంటుంటే ఈ వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లకూడ లేదన్నారు. 21 వేల కోట్ల ప్రజాధనం పెట్టుబడితో స్థాపించిన జెన్కో సంస్థను లీజుకు ఇవ్వడం అమానుషమన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ప్రైవేట్ సంస్థల నుంచి కరెంట్ కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం. నిర్వహణ లోపంతో తక్కువ వ్యయానికి కరెంట్ ఉత్పత్తి చేయగలిగి ఉండి కూడా నిర్లక్ష్యం చేస్తుంది. జెన్కో స్థాపనకు 1490 ఎకరాల్లో వ్యవసాయదారుల నుంచి భూముల సేకరించిన ప్రభుత్వం ఇప్పుడు వేరెవరికో దారాదత్తం చేయాలనుకుంటుంది. 2014లో పూర్తయిన రెండు యూనిట్లు ఇప్పుడు 80 శాతం పూర్తయిన యూనిట్ తో కలిపి 2400 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్న ప్రభుత్వ సంస్థను ప్రైవేటు పరం చేసి వారి వద్ద అధిక ధరలకు కొనాలనుకుంటున్న దుస్థితి ఏర్పడిందన్నారు. నిరంతరాయంగా నాణ్యమైన బొగ్గు సరఫరా ఉంటే నాణ్యమైన కరెంటు తక్కువ ఖర్చుతో తయారు నాణ్యమైన కరెంటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న కంపెని దనాపేక్ష తో నిర్వీర్యం చేయనుంది. 30 వేల మిలియన్ ఆర్డరు ఉన్నా ఉన్న మ సంస్థ నుంచి 16430 మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసి మిగిలింది ప్రైవేటు సంస్థల నుంచి సైకో రేట్లు కొనుగోలు చేయడం అమానుషం. కమీషన్ల కి ఆశపడో లేక మరేతర కారణాల వల్ల నాలెడ్జ్ కంపెనీ నుంచి తీసుకు వచ్చిన నాలుగు లక్షల టన్నులు సుమారు 400 కోట్ల రూపాయలు ఎందుకు పనికిరాకుండా బొగ్గు కోర్టులోనే గుట్టలుగుట్టలుగా పడి ఉంది. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే ప్రైవేట్ సంస్థల నుంచి ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ ప్రభుత్వం సకాలంలో ఇవ్వకపోవడం దారుణం. దాదాపు 1800 మంది సిబ్బంది నిపుణులైన సిబ్బంది దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరా ఉంటే తక్కువ రేటుకే విద్యుత్తు ప్రభుత్వం ద్వారా ఉత్పత్తి చేయగల చేయగల సామర్థ్యం కలిగి ఉంది. సిబ్బందికి జీతాలు కూడా సరిగా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ప్రభుత్వ సంస్థల్లో కరెంటు ఉత్పత్తి అయితే ఏదైనా విపత్తు సమయంలో కూడా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా వస్తుంది అదే ప్రైవేటు పరం చేసినట్లయితే పేమెంట్ రానిదే విద్యుత్ సరఫరా చేసే పరిస్థితి ఉండదు. ప్రభుత్వం వెంటనే ఈ ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి. పెట్టుబడి లేకుండా అప్ప నంగా ఇరవై ఒక్క వెయ్యి విలువగల పరిశ్రమను ప్రైవేటు పరం చేయడం జనసేన పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇదే విషయమై జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో ఈ నిరసనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్లి జెన్కో సంస్థను ప్రైవేటుపరం కానివ్వకుండా జనసేన తరపున పోరాడతామన్నారు.

# రాయలసీమలో తీరని దాహం, పట్టించుకోని ప్రభుత్వం : దారం అనిత



**మదనపల్లి (జనస్వరం) :** చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత పత్రికాముఖంగా మాట్లాడుతూ రాయలసీమ కరువు ప్రాంతమని, వేసవి కాలంలో మంచినీటి పథకాల నుండి తాగునీటి సరఫరా అవుతున్న వీటి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఫలితంగా దాహం తీర్చుకునేందుకు పట్టణ జనం నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ పథకాలకు ప్రభుత్వం అరకొరగా వ్యయం చేసేసినా ప్రయోజనం లేకపోయింది. చాలా ప్రాంతాల్లో పైపు లైన్లు బాగా దెబ్బ తిన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మురుగు కాలువ లోనే పైపులైన్లు ఉన్నాయి. దీంతో తాగునీరు కలుషితం అవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. తాగునీటి అవసరాలకు నీటిని కొనుగోలు చేస్తున్నారు. 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఉన్నప్పటికి తాగునీటి పైపులైన్ల విస్తరణ నీటిశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారు. రాయచోటి ప్రాంతంలో రోజుకు అవసరమైన నీరు 1.50 కోట్ల లీటర్లు. రోజుకి సరఫరా అవుతున్న నీరు 80 లక్షల లీటర్లు మాత్రమే. అదేవిధంగా మదనపల్లిలో సరఫరా చేయాల్సిన నీరు 2.25 కోట్లు లీటర్లు. రోజుకు 75 లక్షల లీటర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. పురపాలక సంఘాలు తాగునీటి అవసరాలకు అనుగుణంగా పైప్ లైన్లను విస్తరించడం లేదు. మొదట్లో వేసిన గొట్టాల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. కారణంగా డిమాండ్ మేరకు చేయలేకపోతున్నారన్నారు.

# ఉత్తరాంధ్ర జనసేన వీరమహిళల సమావేశం



**విజయనగరం (జనస్వరం) :** విజయనగరం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళల సమావేశం ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు పార్టీ సిద్ధాంతాలకు గౌరవిస్తూ ప్రజాదరణ పొందాలని.. అలాగే మహిళ స్వయం ఉపాధి చేసుకోవడానికి పార్టీ తరుపున సపోర్ట్ చేస్తామని అతిథులుగా వచ్చిన రీజనల్ కో ఆర్డినేటర్స్ అన్నారు.. తుమ్మి లక్ష్మీ రాజ్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొని తమను తాము కాపుడుకొనే విధంగా వాళ్ళని వాళ్లే సిద్ధపరుచుకోవాలని.. జనసేన పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి స్కూల్లో కాలేజీలో ఆడపిల్లల భద్రతకు.. సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ప్రత్యేకంగా పెట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి పాల్గొని మహిళల్లో బాధ్యత ఉండాలని.. అందరు ఒకేతాటిపై పార్టీ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర వీర మహిళ విభాగం కోఆర్డినేటర్ కిరణ్, శ్రావణి, త్రివేణి, రాష్ట్ర చేనేత విభాగం వైస్ చైర్మన్ ప్రియాంక, జిల్లా వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎచ్చెర్లలో ఘనంగా ర్యాలీ, పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఎచ్చెర్ల (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గ జనసైనికుల మేరకు 4 మండలాలకు జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం అందుబాటులో ఉండే విధంగా అంగరంగ వైభవంగా ప్రారంభించారు. భారీ ఎత్తున జనసైనికుల సమక్షంలో జనసేన ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు మండలం, సుభద్రాపురం జంక్షన్ వద్ద జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం కాంతి శ్రీ సయ్యద్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యక్రమ నిర్వహణ జాయింట్ కోఆర్డినేటర్ విశ్వక్ షేన్ గారి పర్యవేక్షణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలసి యశస్వి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమెచేతుల మీదుగా ప్రారంభించి, అనంతరం కార్యాలయం ఎదురుగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ కరిమజ్జి మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి బలరాం, ఎచ్చెర్ల మండలం నాయకులు మధు బాబు, రాజాం నియోజకవర్గ నాయకులు ఎన్ని రాజు, ప్రశాంత్, ప్రధాన నాయకులు జనసైనికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# సమస్యలపై నెల్లూరు జనసేన పార్టీ నాయకులను ఆశ్రయించిన సన్నకారు రైతులు



**నెల్లూరు (జనస్వరం) :** ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలం భైరవవరం గ్రామంలో దాదాపు 100 ఎకరాలు కొంత అసైన్డ్ భూమి, కొంత సొంత భూమి కలిగి దానిపై ఆధారపడి గత 50 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న డెబ్బై కుటుంబాలకు చెందిన పొలాలకు ఎటువంటి నోటీసు లేకుండా ఐదు నెలలుగా రిజర్వాయర్ పనులు ప్రారంభించింది ప్రభుత్వం. వారందరినీ ఖాళీ చేయాల్సిందిగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయమై తమ వద్ద ఉన్న కాగితాలు మొదలగు వాటిలో పలుమార్లు ఎమ్మార్వోని, ఆర్‌డిఓని కలిసినట్లు రైతులు వాపోయారు. వారు ప్రత్యామ్నాయం చూపటంలో విఫలమయ్యారు. ఇప్పుడు వారందరూ వీధిన పడాల్సిన పరిస్థితి వచ్చింది. కావున వీరందరూ జనసేన పార్టీ నాయకులను కలిసి తమకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వంతో పోరాడాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ ను కలిశారు.

# కృష్ణవరంలో జనసేన ముఖాముఖీ



**నూజివీడు (జనస్వరం) :** గ్రామ మాజీ సర్పంచ్ లతో, నాయకులతో, అధికా రానికి దూరంగా ఉంటున్న వారితో జనసేన పార్టీ విధివిధానాలు, అధినేత పవన్ కళ్యాణ్ విజన్, ఆయన కౌలు రైతులకు చేస్తున్న సాయం గురించి వారికి తెలుపుతూ ప్రజా నేత పవన్ కళ్యాణ్‌కి అవకాశం ఇచ్చేలా వారి సహాయ సహకారాలు కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు, కమ్మిలి వెంకటేశ్వర రావు, యాదల వెంకటేశ్వర రావు, ఆగిరిపల్లి మండల నాయకులు విజయ్, జన్యువుల అనిల్, జలసూత్రం గోపాల్, చింతల రంగారావు పాల్గొన్నారు.

# జనసైనికుడిపై వైసీపీ కార్యకర్తలు దాడి



**విజయనగరం (జనస్వరం) :** సోమవారం అర్ధరాత్రి విజయనగరం పట్టణంలో, ధర్మపురి లో వైసీపీ నాయకుని భూకబ్జాపై పోరాటం చేస్తున్న జనసైనికులు గౌరీశంకర్ పై దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు. ప్రభుత్వ మహారాజ హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్న గౌరీశంకర్‌ను, జనసేన పార్టీ విజయనగరం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు డోల రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, త్యాడ రామకృష్ణారావు(బాలు), మిడతాన రవికుమార్ మంగళవారం కలసి, సమస్యపై ఆరాతీసి, న్యాయబద్ధంగా ముందుకు వెళ్లేందుకు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు.

# జగన్ పాలనలో దివ్యాంగులు, మహిళలపైన దాడులు, హత్యాచారాలు : గోగన ఆదిశేషు



**బాపట్ల (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయం లో పత్రికా ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో మూగ, చెముడు దివ్యాంగురాలిపైన, తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లిన సమయంలో మధ్యాహ్నం 2 గంటలకు దివ్యాంగురాలు పైన హత్యాచారం మరియు దాడి జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గానీ, హోం మంత్రి, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్, మహిళ ఛైర్పర్సన్ గానీ ఈ ఘటనపై ఇంతవరకు స్పందించలేదు. దివ్యాంగులంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి చిన్న చూపు చూపుతోందని అన్నారు. కేవలం ఓట్ల సమయంలో మాత్రమే దివ్యాంగులకు చేరువైతారు. ఇప్పటికైనా వెంటనే దివ్యాంగురాలు పైన జరిగిన సంఘటనపై స్పందించి తగిన న్యాయం చేయాలని జనసేన పార్టీ నుండి దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకి రాజశేఖర్ రెడ్డి, గంటా నాగ మల్లేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, దంది ప్రోలు వీరాజు పాల్గొన్నారు.

# రైతులను కులాల వారిగా విభజించిన ప్రభుత్వం మీదే : వాసగిరి మణికంఠ



**గుంతకల్ (జనస్వరం) :** సీబీఐ దత్తపుత్రుడా.. జనసేనాని పవన్ కళ్యాణ్ నుంచి సాయం అందుకున్నవారు కౌలు రైతులు కాదని చెప్పగలరా? ఆత్మహత్యలు చేసుకున్నది కౌలుకి వ్యవసాయం చేసి అప్పులపాలైన రైతులు.. పోలీస్ రికార్డుల్లో వివరాలు చూపిస్తాం. ఓపెన్ సవాల్ కు జనసేన సిద్ధ రండి అని వాసగిరి మణికంఠ పత్రికాముఖంగా వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ సీబీఐ దత్తపుత్రుడికి ఆత్మ హత్యలు చేసుకున్న కౌలు రైతులు, వారి కుటుంబాలు పవన్ కళ్యాణ్ వచ్చి ఆర్థిక సాయం అందిచే దాకా మీకు కనబడ లేదా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట తప్పం మడమ తిప్పం అని చెప్పుకునే జైలు రెడ్డి మీరు చెప్పి అమలు చేయని పథకాలు మీకు గుర్తు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానన్న పెన్షన్ ఎక్కడ?, అలాగే సీపీఎస్ రద్దు పరిస్థితి ఏంటి?, జాబ్ క్యాలెండర్ ఎక్కడా ?, మద్యపాన నిషేధం ఎప్పటి నుంచి అమలు ?, పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది?, ఉచితంగా ఇస్తానన్న విద్యుత్ వ్యవసాయ మోటర్లుకు మీటర్లు ఎందుకు? అని అన్నారు. అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమానికి పాటుపడే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత మీకు లేనేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చెకు డ్యాముల మరమ్మతులు తక్షణం చేపట్టాలి

## అరకు జనసేన నాయకులు



**అరకు (జనస్వరం) :** నియోజకవర్గ కేంద్రమైన బంధం పంచాయతీ పరిధిలో గల రంపుడు వలస గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా, గతుం లక్ష్మణరావు ఆధ్వర్యంలో జనసేన బృందం ఆయా గ్రామాల్లో పర్యటించారు. ముందుగా జనసేన బృందం ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం గ్రామ పరిధిలో మరమ్మతులు ఉన్న చెకు డ్యామును గ్రామస్తులతో పాటు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణ మే దంపుడు వలస మరమ్మతులో ఉన్న చెక్ డ్యాములు రిపేరింగ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గాయాలతో బాధపడుతున్న పెద్ద కాపు సోమేష్ కుమార్ చిన్నారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా, శ్రీ రాములు, వల్లంగి రామకృష్ణ, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత జగన్‌కి లేదు

### జనసేన పార్టీ నాయకులు



విజయనగరం (జనస్వరం) : రాష్ట్రంలో ఆత్మహత్యల చేసుకున్న కౌలు రైతులకు అండగా నిలుస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో 30 కోట్ల రూపాయిలను నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడిన 3000 కుటుంబాలకు లక్ష చొప్పున తన వంతుగా చిన్న వెసులుబాటును కల్పించేలా సహాయం చేస్తుంటే.. దాన్ని కుడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విమర్శించడం తన కుసంస్కారాన్ని తెలియజేస్తుందని జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, జమ్ము ఆదినారాయణ అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కూడలిలో ఆదాడ మోహనరావు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారిరువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ చేస్తున్న సహాయానికి అభినందించాల్సింది పోయి దత్త పుత్రుడు అంటూ మాట్లాడి,అసలు ఆత్మహత్య చేసుకుని ప్రభుత్వ సహాయం పొందని ఒక్క కుటుంబాన్ని అయినా గుర్తించారా అని ముఖ్యమంత్రి అనడం హాస్యాస్పదంగా ఉందని, ఇచ్చే పరిహారాన్ని తప్పించుకోవాలని అనేక మార్గాలను అన్వేషించి పరిహారం పొందాల్సిన కౌలు రైతు కుటుంబాలను లెక్కల్లో నుంచి తప్పించి ఆ డబ్బుతో నాయకుల జోబులు నింపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలన్నిటిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), మిడతాన రవికుమార్, పతివాడ అచ్చింనాయుడు, సిగ తవిటి నాయుడు, దానవా ఏష్, యడ్డల సంతోష్, జమ్ము నాని, ఆర్మీ మూర్తి, పిన్నిటి సాయి పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేసిన సీబీఐ దత్త పుత్రుడు

### గుంటూరు నగర జనసేన అధ్యక్షులు నేరేళ్ళ సురేష్



గుంటూరు, (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ లో బీసీలకు అన్యాయం చేసిన సీబీఐ దత్త పుత్రుడికి ఈసారి ఓటమి ఖాయమని గుంటూరు నగర అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలకు పదవు లు కాదని చంద్రబాబు అనుచ రుడయిన కృష్ణయ్యకు రాజ్యసభ ఇవ్వడమేంటి?అడిగేవారు లేరని మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతున్నారు. ఈసారి మీకు ప్రజలు ఓట్ల రూపంలో సరయిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.. ఒకప్పుడు గ్యాంగ్ స్టర్ నయిమ్ ఆర్. కిష్ణయ్యకి సంబంధాలు ఉన్నాయని మీరు విమర్శించిన సంగతి ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఇంతకన్న సిగ్గులేని రాజకీయం ఇంకొకటి లేదని ఎద్దేవ చేశారు.

## పాయకరావుపేట జనసేనలోకి జోరందుకున్న చేరికలు



అనకాపల్లి (జనస్వరం) : పాయకరావుపేట మండలం నుంచి వెంకటనగరం గ్రామానికి చెందిన టీడీపీ కి చెందిన వార్డు మెంబెర్లు జగన్, శ్రీను తో పాటుగా 30 మంది జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి బుజ్జి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బుజ్జి వారితో మాట్లాడుతూ మీకు ఏ విధమైన సహాయం కావలసి వచ్చిన నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు.

# చెత్తను తొలగించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం

- చెత్త తీయండి అంటే మునిసిపల్ సిబ్బంది సంబంధం లేదంటున్నారు
- పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద వాపోయిన ప్రజలు
- జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు సిటీ, (జనస్వరం) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం రెండవ రోజు స్థానిక మైపాడు రోడ్డు వేణు గోపాల్ నగర్ లో కొనసాగింది. ఆ ప్రాంతంలోని ఆరు వీధుల్లో ఇంటింటికి తిరిగి ప్రచార కరపత్రాన్ని పంచిపెట్టారు. ప్రతి ఇంటి వాకిలికి కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అంటూ స్టిక్కర్ అంటించారు. స్థానికులు వారి సమస్యలను కేతంరెడ్డికి వివరించారు. సావధానంగా ప్రతి ఒక్కరి సమస్యను విన్న కేతంరెడ్డి ఆ సమస్యలను తన డైరీలో వ్రాసుకుని ప్రతి ఒక్క సమస్య పరిష్కారం కోసం పోరాడతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తాము చేపట్టిన పవనన్న ప్రజాబాట ద్వారా ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై ఎంత అసహనంతో ఉన్నారో, ఎంత వ్యతిరేకతతో ఉన్నారో అర్థం అవుతోందన్నారు. రెండో రోజు ప్రజాబాటలో ఆరు వీధులు తిరిగితే వీధికొక సమస్య దాపురించి ఉందని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు దుర్గంధభరితంగా మారిన తమ వీధుల పరిస్థితిని తనకు వివరించారని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటి నుండి 120 రూపాయలు చెత్త పన్ను విధిస్తున్నారని, కానీ చెత్త తీసేందుకు మాత్రం ప్రతి రోజు మునిసిపల్ సిబ్బంది రావట్లేదని ప్రజలు తెలిపారన్నారు. దీంతో కొన్ని సార్లు వీధులపైనే చెత్త వేయాల్సి వస్తోందని, ఆ సమయంలో అలా వీధుల్లో వేసిన చెత్తను సిబ్బంది తీసుకెళ్లట్లేదని ప్రజలు తెలిపారన్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో సైడు మురికి కాలువల్లో మురికినంతా వీధుల్లోకి పూడిక తీసారని, కానీ ఆ పూడిక తీసిన మురికిని ఇప్పటివరకు మునిసిపల్ సిబ్బంది తొలగించలేదని, దీంతో దుర్గంధంతో వీధుల్లో తిరుగలేకున్నామని ప్రజలు తెలిపారన్నారు. మురికిని తీయండి అని మునిసిపల్ సిబ్బందిని అడిగితే తమ పని కేవలం ఇళ్ళ నుండి చెత్తను సేకరించడమే అని, వీధుల్లో మురికితో, చెత్తతో తమకు సంబంధం లేదని సమాధానం ఇస్తున్నారని ప్రజలు వాపోయారన్నారు. తాను తిరిగిన ఆరు వీధుల్లో అన్నింట్లోను ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని కేతంరెడ్డి తెలిపారు. చెత్తకి పన్ను వేస్తున్న వైసీపీ పాలన మొత్తం చెత్తమయంగా ఉందని విమర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే ఇలాంటి చెత్త పరిస్థితులు ఉండవని, ఈసారి పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇవ్వాలని ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరిని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, జీవన్, ప్రభాకర్, శ్రీకాంత్, జాఫర్, సాయి, మహిళా నేతలు %ంని% ఆలియ, శిరీష రెడ్డి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఐ దత్తపుత్రుడు జగన్ కు రైతులు అంటే చులకన భావం : తీగల చంద్రశేఖర్



నెల్లూరు (జనస్వరం) : గూడూరు జనసేనపార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనసేనాని పవన్ కల్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టి ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కో కౌలు రైతు కుటుంబానికి లక్షరూపాయల వంతున మొత్తం 30 కోట్లు ఇస్తుంటే అభినందించాల్సింది పోయి జనసేనాని మీద పడి ఏడవడం చూస్తుంటే జగన్ మోహన్రెడ్డి చేతకాని తనానికి, అసహనానికి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. జనసేనపార్టీ ద్వారా ఇప్పటి వరకు 200 మంది కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అన్నీ వ్యవస్థలు చేతిలో ఉన్నా, చనిపోయిన వాళ్లు రైతులో కాదో తెలియని స్థితిలో ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతులను చూపడానికి మీలాగా, మా నాయకుడు "ఆత్మలతో" మాట్లాడేవారు కాదని, జనసేనపార్టీ ఆర్థికసాయం అందించిన వారి వివరాలు పోలీసు రికార్డ్స్ లో ఏమి రాసి ఉన్నాయో చూపిస్తామని, అలాగే ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలను విచారిస్తే వారు రైతుల్లో కాదో తెలుస్తుందన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి 7 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల కోసం వైసీపీ తెచ్చిన చట్టం వల్ల, అలాగే కౌలు రైతు కార్డులు ఇవ్వకపోవడంతో కౌలురైతులకు రుణాలు, బీమా సదుపాయం అందడం లేదన్నారు. అలాగే రైతులను కులలవారిగా విభజించి లబ్ధి చేకూర్చాలని చేసిన నిబంధనను తొలగించడంతో పాటు వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్లు పెట్టె ఆలోచనను విరమించుకోవలని డిమాండ్ చేశారు. జనసేనపార్టీ నాయకులు ఇంద్ర, స్వరూప్, సనత్, వసంత్, సాయి, మోహన్ పాల్గొన్నారు.

## ఎస్.కోటలో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల



ఎస్.కోట (జనస్వరం) : కష్టాల్లో ఉన్నవారి కోసం సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ నాయకులు గొరపల్లి చినబాబు, గొరపల్లి రవికుమార్ పేర్కొన్నారు. రాజకీయాల్లో అవినీతి రాజ్యమేలుతున్న ఈరోజుల్లో సొంత డబ్బు ఖర్చు పెట్టే నాయకుడు ఉండడం అరుదైన విషయమన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రకు మద్ధతుగా టీం పిడికిలి వారు రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్.కోట జనసైనికులు ఆదివారం ఆవిష్కరించారు. కొత్తవలస జంక్షన్ లో పార్టీ నాయకులు, జనసైనికులు కలిసి పోస్టర్లను ఆటోలకు, దుకాణాలకు అతికించారు. ఈ సందర్భంగా గొరపల్లి రవికుమార్, గొరపల్లి చినబాబు మాట్లాడుతూ కౌలు రైతులకు మద్ధతుగా పవన్ కళ్యాణ్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. 3000 మంది రైతులకు 30 కోట్ల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, వివేకంతో జనసేన పార్టీకి మద్ధతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు అండగా పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ కార్యక్రమం గురించి జనసైనికులు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మల్లు వలస శ్రీను, కొత్తవలస ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీచేసిన నక్కరాజు సతీష్, నాయకులు పిల్లా రామ దుర్గ, శ్రీనివాస రాజు, ముచ్చకర్ల శ్రీను, గొర్లె శ్రీనివాసరావు, ఇరోతి రమణ, ఉగ్గిన చిన్నారావు, ముమ్మ న రమణ, కరెడ్ల రామకృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.

## సీబీఐ దత్తపుత్రుడు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య



మదనపల్లి (జనస్వరం) : సీబీఐ దత్తపుత్రుడు జగన్ ఎన్నికలకు ముందు ప్రతి రైతుకు ఏడాదికి పన్నెండు వేల ఐదు వందలు రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. కిసాన్ యోజన కింద కేంద్రం ఇచ్చే ఆరువేల రూపాయలు, రాష్ట్రం వాటా 7500 కలిపి 13500 ఇస్తున్న సీఎం జగన్ మొత్తం తానే ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రతి రైతుకు 20,000 ఎగ్గొట్టి రైతులను మోసగిస్తున్నది నిజమా కాదా అని అన్నారు. రాష్ట్రంలో 15 లక్షల మంది రైతులు ఉంటే 1.50 లక్షల మందికి రైతు భరోసా కింద 7500 రూపాయలు ఇస్తూ వారి జీవితాలను మార్చేస్తున్నట్లు సీఎం జగన్ డబ్బా గొడుతున్నారు. రైతులకు ఇచ్చింది గోరంత అయితే విత్తనాలు, ఎరువులు విద్యుత్ చార్జీల పెంపు, వ్యవసాయ మోటార్లు మీటర్ల పేరుతో లెక్కల్లో చెప్పలేనంత. లక్షల లోపు ఋణాలకు ఉచిత వడ్డీ అని సీఎం అన్నారు. ఎక్కడైనా అమలవుతుందా అని అన్నారు. కేంద్ర సహకార బ్యాంకులు రుణం తీసుకున్న రైతుల నుండి బలవంతంగా వడ్డీ వసూలు చేస్తున్నారు.

జొన్న మొక్కజొన్న కొనుగోలు పేరుతో రైతు భరోసా కేంద్రాన్ని అడ్డంపెట్టుకుని వైకాపా నేతలు లక్షాధికారులు అయితే రైతులు మాత్రం బికారులవుతున్నారు. అప్పులపాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు..

ఇదేనా జగన్మోహన్ రెడ్డి రైతుల జీవితాలలో నింపిన వెలుగు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీబీఐ దత్తపుత్రుడికి ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులు కనిపించలేదా ???




**నెల్లూరు (జనస్వరం) :** రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మూడో స్థానంలో ఉన్న విషయాన్ని మరచినట్లుంది ఈ బెయిలు రెడ్డి ప్రభుత్వం అని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సిబిఐ దత్తపుత్రుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రపంచం మొత్తం కరువుకాటకాలతో అల్లాడిపోతూ ఉంటే రాష్ట్రం మొత్తం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుంది అని చెప్పడం హాస్యాస్పదం. అధికారంలో ఉన్న లేకుండా ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమానికి పాటుపడే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎటుచూసినా నిరసన సెగలు ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల వ్యతిరేకతని తట్టుకోలేక ఫ్రస్టేషన్ తో ఇష్టమొచ్చినట్లు రాష్ట్రంపై అప్పులు భారం మేపారు. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చింది లేదు, జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగాలు ఇచ్చింది లేదు పనిచేసే వారికి జీతాలు పెంచే పరిస్థితి లేదు రోడ్లన్నీ గతుకుల మయం. పల్లెల కనెక్టివిటీ రోడ్లు దారుణంగా ఉన్నాయి వాటి గురించి పట్టించుకునే నాథుడే లేదన్నారు. ముందస్తు ప్రణాళిక లోపంతో కరెంటు కోతలు మరియు కరెంటు కొరతతో రాష్ట్రం అల్లాడుతోంది. ఆర్థిక సమస్యలతో సతమతమై ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు సొంత సంపాదన లక్ష రూపాయలు ఇచ్చేదాకా రైతు భరోసా ఊసే లేదు. నేలటూరులో ఏపీ జెన్కో స్థాపించేందుకు గాను రైతుల దగ్గర 14 వందల ఎకరాలు భూములు రైతుల వద్ద తీసుకుంటూ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తానని మాట తప్పింది ఈ బెయిల్ రెడ్డి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ వ్యతిరేక ఓట్లను చీల్చనివ్వం అన్న ఒక్క మాటని అడ్డుపెట్టుకొని మైండ్ గేమ్ కి సిద్ధమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చే దిశగా ఆలోచించాల్సింది పోయి అధికారాన్ని ఎలా కాపాడుకోవాలని దురుద్దేశంతోనే ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సుజయ్ బాబు, సుధీర్, నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు నాయకులు సతీష్, హరి వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం టోకు విక్రయదారులు పైన విచిత్రమైన ఆంక్షలు అనంత జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** నాటుసారా తయారీని అరికట్టలేక బెల్లం టోకు విక్రయదారులు పైన సెబ్ అధికారులు విచిత్రమైన ఆంక్షలు విధించడం ఎంతవరకు సబబు? అని అనంత జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి పత్రిక ముఖంగా అన్నారు. బెల్లం అమ్మే దుకాణదారులు పైన తక్షణమే సెబ్ అధికారులు, ప్రభుత్వం తక్షణమే ఆంక్షలు సడలించి బెల్లం విక్రయించే వర్తక వ్యాపార రంగానికి సహకరించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బెల్లం విక్రయదారులకు, బెల్లం అనుబంధంగా చిరుతిండ్లు తయారుచేసి విక్రయించే చిరు దుకాణాలకు, కార్మికులకు జనసేనపార్టీ అండగా నిలిచి ప్రభుత్వం మెడలు వంచుతామని తెలియజేశారు.

## జనసేనపార్టీలోకి చేరిక



**అనకాపల్లి జిల్లా, (జనస్వరం) :** పాయకరావుపేట మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన పలువురు పార్టీ కార్యకర్తలు జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన గరికిన శ్రీను ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయ యువ జన సేవా సంఘం యూత్ 50 మంది యువకులు పార్టీ చేరినట్లు గెడ్డం బుజ్జి తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వ పాలనలో గడప గడపలో సమస్యలే : దారం అనిత



**మదనపల్లి (జనస్వరం) :** ఈ నెల 11 నుండి వైకాపా ఎమ్మెల్యేలు చేపట్టిన గడప గడపకు వైకాపా కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యేకి చేదు అనుభవాలే ఎదురవుతున్నాయి. ప్రజలు ఎమ్మెల్యేలను రోడ్లమీద నిలదీసి వారిని, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, మహిళలకు రక్షణ మహిళలపై తరచుగా జరుగుతున్న దాడులు, ఇలా ప్రతి ఒక్క సమస్య మీద ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఎన్నికల అప్పుడు కనిపించిన ఎమ్మెల్యేలు ఇప్పుడు కనిపిస్తున్నారని నిలదీసిన రోజులు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో ఎమ్మెల్యేలను అసలు ఊర్లోకి రానివ్వడం లేదు. మురుగు కాలువలు రహదారుల నిర్మాణం చాలా ఇబ్బంది పెడుతోంది అని, చాలాచోట్ల మంచినీటి సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గళమెత్తారు. అదేవిధంగా పిల్లలు చదువుకుంటున్న భవనాలు పెచ్చులు ఊడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సెలవుల్లో బడులను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని, రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు చాలా అద్వానీ స్దితికి చేరుకున్నాయి. వర్షం కురిసినప్పుడు బురద నీరు నీరు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిమీద ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కనీసం గుంతలను పూడ్చాలని కోరారు. నిత్యావసర ధరలు పెంచడంతోపాటు పెట్రోల్ డీజిల్ ఆర్టీసీ చార్జీలు వైకాపా ప్రభుత్వంలో ఊహించని స్థాయికి పెరిగాయని ఆదాయం లేని రాష్ట్రంలో ఎలా బతకాలి ఈ విధంగా రేట్లు పెంచారు అని ప్రజలు ప్రభుత్వాని విమర్శించారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయాలని బాపట్ల జనసైనికుల వినతి



**బాపట్ల (జనస్వరం) :** పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోనీ ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో ఈ నెల 17వ తారీకు దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తామని చెప్పి వీటిని వాయిదా వేయడం జరిగినదని అన్నారు. వాయిదా వేసిన సంగతి దివ్యాంగులకు సరైన టైంలో ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు. మంత్రి మేరుగ నాగార్జున వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పి ఉపకరణాలు పంపిణీ చేయాలని మరియు వారికి ప్రభుత్వం ఇచ్చే 3000 పెన్షన్ లో ఇలా ఉపకరణాలు ఇస్తాం అని పిలిచి ఒక్కొక్కరికి 200 రూపాయలు చార్జీలు అయ్యేలా చేశారు అది వారికి వృదా ఖర్చు అని అన్నారు. పెరిగిన ధరలతో ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్న దివ్యాన్గు లు పోరాటం చేయక ముందే జాగ్రత్త వహిస్తే మంచిది. జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది.

## రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ



**శృంగవరపుకోట, (జనస్వరం) :** ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా 3000 వేల కుటుంబాలకు తనవంతు చేయూతగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 30 కోట్ల రూపాయల తన సొంత కష్టార్జితం ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఇటువంటి కార్యక్రమం ప్రజలకు తెలియజేయాలని దృఢ సంకల్పంతో శృంగవరపుకోట జనసైనికుల వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో శృంగవరపుకోట దేవిగుడి జంక్షన్ లో కౌలు రైతుల భరోసా యాత్ర పోస్ట్ ర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం 5 మండలాలకు సంబంధించిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళల పాల్గొన్నారు.

## పి టి జి గ్రామం కరకవలసలో తాగునీటి కొళాయిలు మంజూరు చేయాలి



**అరకు, (జనస్వరం) :** అల్లూరి సీతా రామరాజు జిల్లా అరుకు నియోజకవర్గం బొండం పంచాయతీ పరిధిలో గల కరకవలస పి టి జి గ్రామంలో మంచినీరు సదుపాయం కల్పించాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా, మాదాల శ్రీ రాములు, అల్లంగి రామకృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికీ నేటి వరకు పి టి జి గ్రామం కరకవలసలో కొళాయిలు మంజూరు చేసి మంచి నీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి ఈ జగన్ రెడ్డి పాలనలో చూస్తున్నామని ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఏదేమైనా ప్రభుత్వ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నీటి ఎద్దడి సమస్య గ్రామంలో నెలకొందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి తక్షణమే నీటి సమస్య పరిష్కారం చేయగలరని ఈ సందర్భంగా జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. వేసవి కాలం రావడంతో బావి ఉన్నప్పటికీ నీరు ఇంకి పోవడంతో ఊరి చివర్లో ఉన్న పొలాలు పూట నీరు తెచ్చుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వం గిరిజనుల పట్ల ఏవిధంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుందని తెలిపారు. కోట్లాది రూపాయలు గిరిజనులకి నిధులు కేటాయిస్తుంది అని చెప్పే ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం నీటి ఎద్దడితో ఇటువంటి గ్రామాలు ఎన్నో ఉన్నా యని ప్రభుత్వ సంబంధిత అధికా రులు గ్రామాలలో పర్యటిస్తేగా గిరిజనుల సమస్యలు తెలియడానికి అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మంచినీటి పరిష్కారం కోసం ముట్టడి కార్యక్రమం చేపడతామని తెలిపారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా బావి వద్ద ఖాళీ బిందెలతో మంచినీరు సదుపాయం కల్పించాలని నినాదాలతో నిరసన కార్యక్రమం మహిళలతో చేపట్టారు. దీనికి ముందుగాను ఇంటింటికి జనసేన మాటలు జనసేన సిద్ధాం తాలు జనాల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బలియా గుడ గ్రామం లో పర్యటించి గిరిజనులతో సమా వేశమై ప్రజా వ్యతిరేక ప్రభుత్వం విధానాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావుని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు

## జనసైనికుల పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాకినాడ జిల్లా (జనస్వరం) :** తుని టౌన్ 7వ వార్డ్ లో తుని జనసైనికుల ఆధ్వర్యంలో హైమ నేత్రాలయం వారి పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 100మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 30 మందికి ఆపరేషన్ చేయాలని డాక్టర్ శివ ప్రసాద్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి మాట్లాడుతూ తుని జనసైనికులు ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని బుజ్జి తెలిపారు. హైమ నేత్రాలయం డాక్టర్. శివ రాజా ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి సీతారామరాజు, బోనం చినబాబు, జనసెన శివ, గెడ్డమురి సురేష్, ఇళ్ళ శివ, చోడిశెట్టి గణేష్, పలివేల లోవరాజు, గట్టెం నాగబాబు, కోజ్జువరపు ఆనంద్, ముఖ్య నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# కొడుకేమో చూడట్లేదు - ప్రభుత్వమేమో పింఛన్ ఎత్తేసింది



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట ఐదో రోజుకు చేరింది. మైపాడు రోడ్డు మధురా నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లిన కేతంరెడ్డి ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భం గా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటలో తనకు ఎదురైన సంఘటన ఎంతో బాధ కల్గించిందని అన్నారు. మధురా నగర్ లోని మొదటి వీధిలో ఉంటున్న ఓ వృద్ధురాలు వైసీపీ ప్రభుత్వం తన వృద్ధ్యాప్య పింఛన్ ఎత్తేసిందని, దీంతో బ్రతకడం కష్టంగా మారిందని వాపోయిం దన్నారు. తన కొడుకు ఆటో కొనడానికి అప్పు కోసం ఆదాయ పన్ను దాఖలు చేసాడని, ఇప్పుడు పన్ను దాఖలు చేసారు అనే దాని ఆధారంగా తన రేషన్ కార్డు ఎత్తేశారని, పింఛన్ ఆగిపోయిందని, అండగా ఉండాల్సిన కొడుకు ఆర్థిక ఇబ్బందులతో తనను వదిలేసి వేరుగా పోయాడని, ఇప్పుడు ప్రభుత్వం కూడా పట్టించుకోవట్లేదని, తన రేషన్ కార్డులో తన కొడుకు కుటుంబ వివరాలను తొల గించి తనకు పింఛన్ పునరుద్ధరించాలని వాలం టీర్లకు, సచివాలయ సిబ్బందికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవట్లేదని భోరున విలపించిందన్నారు. గతంలో వయసును బట్టి వృద్ధులకు, స్థితిని బట్టి వితంతువులకు, వికలాం గులకు పింఛన్లు ఇచ్చేవారని, ఇప్పుడు రేషన్ కార్డు ఆధారంగా ఇస్తుంటే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, ఏ ఇంటిలో ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉంటాయో, ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో ప్రభుత్వానికి ఎలా తెలుస్తుందని, అది వ్యక్తిగతమని, ప్రభుత్వం లబ్ధిదారులను తగ్గించుకో వడానికే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని విమ ర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే ఇలాంటి తుగ్లక్ పనులన్నిటికీ చరమగీతం పాడుతామని, లబ్ధిదారులం దరికీ పింఛన్లు అందేలా చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు అంటూ దివ్యాంగులను, వృద్ధులను మళ్ళీ మోసం చేస్తున్న సీఎం

**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన జనసేన పార్టీ జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి గత మూడు సంవత్సరాలుగా దివ్యాంగులు, వృద్ధులను పట్టించుకోకుండా ఇప్పుడు గడప గడపకు అంటూ దివ్యాంగులను, వృద్ధులను వాటేసుకుంటూ వైసీపీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇప్పుడు గుర్తొచ్చారా? అని ప్రశ్నించారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కోన రఘుపతి ఏ ఒక్క పని చేయకుండా మూడు సంవత్సరాల తర్వాత దివ్యాంగులు, వృద్ధులు ఇప్పుడు గుర్తొచ్చారా! నియోజకవర్గంలో ఉన్న వృద్ధులను, దివ్యాంగులను వాటేసుకుంటున్నా ఎమ్మెల్యే కోన రఘుపతి మళ్లీ మోసం చేసి ఎమ్మెల్యే అవుదామని ఇంటింటికి తిరుగుతూ ఉన్నాడు. ఈ విషయాన్ని రాష్ట్రంలో ఉన్న ప్రజలు బాపట్ల నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అందరూ తెలుసుకోవాల్సిందని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, తాడిశెట్టి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## చిట్వేలిలో జనసేనపార్టీ బలోపేతం కోసం సమావేశం



**చిట్వేల్ (జనస్వరం) :** జనసేన పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం చిట్వేలి పట్టణంలో జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి చిట్వేలి మండలంలో పార్టీ బలోపేతంపై జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ జనరల్ సెక్రటరీ మరియు చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు భవాని కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మరియు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలపతి చిట్వేలి మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి కడప జిల్లా పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి జనసేన నాయుకులు మాదాసు నరసింహ, మాదాసు శివ, కంచర్ల సుధీర్ రెడ్డి, పగడాల శివ శంకర్, సువారపు హరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండ నియోజకవర్గ గ్రామాల్లో పర్యటన



**పత్తికొండ, (జనస్వరం) :** పత్తికొండ నియోజకవర్గం క్రిష్ణగిరి మండలం కటరకొండ, పులిచర్ల గ్రామాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్యటన జనసేన పార్టీ పత్తికొండ నియోజక వర్గ నాయకుడు రాజశేఖర్ మాట్లా డుతూ రాజశేఖర్ గ్రామాలకి వెళ్లాలం టేనే మోకాలు లోతు గుంతల పడిన రోడ్డులో వెళ్లాల్సి వస్తుంది అంటే ఈ గ్రామాలకు వెళ్లే ఈ ప్రజల పరిస్థితి ఎలా ఉందని అర్థం చేసుకోవాలి. ఇప్పటివరకు ఈ గ్రామాలకు అనేక సార్లు పూజ కార్యక్రమాలు జరిగినప్ప టికీ సిసి రోడ్డు లేదా తారు రోడ్డు వేయలేకపోయారు. ఈ రోడ్ లోనే గవర్నమెంట్ స్కూల్ ఉన్నాయి ఈ రోడ్డు వెంట నడిచే ప్రతి ఒకరికి నరక యాత్ర కనిపిస్తుంది. వర్షాకా లంలో అయితే ప్రతిరోజు ఈ గుంతల్లో నడుచుకుంటూ వెళ్లే వారి కైనా బైక్ లో ప్రయాణించేవారు. బైక్ స్కిడ్ అయ్యి ప్రతిరోజు 10 మందికి పైగా కింద పడి దెబ్బలు తగులుతు న్నాయి అంటేనే మనం అర్థం చేసు కోవాలి. స్వాతంత్రం వచ్చి 74 సంవ త్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ గ్రామాలలో ఉన్న రోడ్డు నిర్మాణ సమస్యను, ప్రస్తుత ప్రభుత్వం, గానీ ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు గాని, ఎందుకు రోడ్డు వేయలేక పోయారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎవరి స్వార్థం కోసం ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయలేదు. ఇప్పటికైనా గానీ కటార కొండ పులిచెర్ల గ్రామా లకి రోడ్డు వేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల తమ స్వార్థ రాజకీయాలు కోసం జనాలను కీలుబొమ్మలుగా చేసి ఆట ఆడుతున్న మీ ఆటలు ఇక సాగవు. జనాల్లో మార్పు మొదలైంది. ఆ మార్పు ఏంటో 2024లో ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా కాని అధికారపక్షం అయి నా ప్రతిపక్షం పార్టీ నాయకులు అం దరికీ మీ స్వార్థ రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల కోసం పని చేయండి గ్రామాల అభివృద్ధికి చేయండి సహక రించండి, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండేవిధంగా మార్పు తీసుకువద్దాం అన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు, నాగేశ్వరరావు, కాలువ భాస్కర్, తిరుపాల్, లవన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జనసేనపార్టీ కార్యాలయంలో ఘనంగా బొందల శ్రీదేవి పుట్టినరోజు వేడుకలు



**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో కృష్ణ - పెన్నా రీజినల్ కోఆర్డినేటర్ బొందిల శ్రీదేవి పుట్టినరోజు సందర్భంగా వీర మహిళ విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేపించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రాయని రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఏడుకొండలు సూరే, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు శబరి, కోమలి, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు నజీర్, సుభాని, ఉష, 38వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు అలా నారాయణ, 21 వ డివిజన్ అధ్యక్షులు వాసుకి నాయుడు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష, వీర మహిళ నాగేంద్రం, ఒంగోలు జనసేన నాయకులు నరేష్, చెన్ను తదితరులు పాల్గొన్నారు.

## చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలోకి పలువురు చేరిక



**ధర్మవరం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం లింగారెడ్డి పల్లి గ్రామం నుండి వలకొండ రవి, కపాడం కాటమయ్య, అర్వేటి ఓం ప్రకాష్, అన్నం శ్రీకాంత్, మేకల నాగ భూషణ, శివానంద, కపాడం రవి, 10 కుటుంబాలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల కన్వీనర్ పుర్రం శెట్టి రవి, తాడిమర్రి మండల కన్వీనర్ కొండ్ర చంద్రబాబు నాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయ రామాంజనేయులు, దాడితోట కృష్ణయ్య, ఇండ్ల రామాంజనేయులు, కోటికి రామంజి, పేరూరు శ్రీనివాసులు, సీన తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ధర్మవరం, (జనస్వరం) :** ధర్మవరం పట్టణం గూడ్స్ షెడ్ కొట్టాల్ కు చెందిన మాబు, మున్న కుమారుడు మెకానిక్ వృత్తి చేసుకునే ముస్లిం మైనారిటీ యువకుడు షేక్ కాసీం వలి (24) రంజాన్ పండుగ రోజు ధర్మవరం నుండి కొండాపురంకు వెళ్తున్న సమయంలో సింహాద్రిపురం దగ్గర ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై చికిత్స పొందుతూ మరణించడం జరిగింది ఈ విషయం చిలకం మధుసూదన్ రెడ్డి తెలుసుకొని వారి స్వగృహంకు విచ్చేసి షేక్ కాసీం వలి కుటుంబాన్ని పరామర్శించి జనసేన పార్టీ తరపున 50 వేల రూపాయలను షేక్ ఖాసిం వలి భార్య హసీనాకి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా షేక్ ఖాసిం వలి కుటుంబానికి, వారి కూతురు అలీన సుల్తానాను తప్పకుండా ఆదుకుంటామని వారికి బరోసా ఇచ్చి మనోధై ర్యం చెప్పి షేక్ కాసీం వలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుణ్ణి మనసారా కోరుకోవడం జరిగింది.